# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(మూడవ సమావేశం : మొదటిరోజు)

గురువారము, 20 సెప్టెంబరు, 1990

*(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)*

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## సోమశిల వద్ద మిని జలవిద్యుత్పాదక కేంద్రము

1—

*1750—సర్వశ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు), సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) నెల్లూరు జిల్లాలో సోమశిలవద్ద మిని జలవిద్యుద్పాదక కేంద్రాన్ని నెలకొల్పే ప్రతిపాదన ఏదేని కలదా?

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమి?

ముఖ్యమంత్రి తరవున, ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):— (అ) అవునండీ.

(ఆ) నెల్లూరు జిల్లాలోని సోమశిల డాం సైటు వద్ద ఒకొక్కటి 5 ఎం.డబ్ల్యు సామర్ధ్యంగల రెండు జల విద్యుత్ ఉత్పాదక కేంద్రాలను స్థాపించేందుకు ఉద్దేశించడమయింది. రూ. 1741 లక్షలు ఖర్చుకాగల ఈ విద్యుత్ పథకం నివేదికను క్రొత్త ఢిల్లీలోని కేంద్ర విద్యుచ్ఛక్తి అధారిటీకి సాంకేతిక ఆర్థిక పరమైన అనుమతికోసం 12-4-90న పంపడమయింది. అది యింకా అందవలసివుంది.

## సభాకార్యక్రమము

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? దయచేసి కూర్చోండి. సుందరరామిరెడ్డిగారూ అడగండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- మంత్రులను పరిచయం చేయించండి. ఆయన అదే అడుగుతున్నారు. మంత్రులను పరిచయం చేస్తే వారు జవాబులు ఇచ్చినప్పుడు అర్థం అవుతుంది.

శ్రీ డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- క్రొత్త మంత్రుల సమాధానాలున్నాయి. వారు జవాబులు చెప్పవలసి ఉంది. పరిచయం చెయ్యకుండా ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టైం అయిందని ప్రొసీడ్ కావడం జరిగింది. క్రొత్త మంత్రులయినా, తెలిసిన వారే కనుక పరిచయం చెయ్యకపోయినా ఇబ్బంది ఉండదు అని...

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- ఆనవాయితీ ప్రకారం క్రొత్త మంత్రులను పరిచయం చేయాలి. శాఖలతో సహా మంత్రులను పరిచయం చెయ్యడం సంప్రదాయం.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):- మంత్రులను ముఖతా పరిచయం చేసే పని లేదు. పేపర్‌లో ఇచ్చారు. బాగానే ఉంది. కాని దురదృష్టవశాత్తు, పొల్యూషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, డ్రయినేజ్, గ్రంధాలయాలు, వరద నివారణ, అధికార భాష, పురాతత్వ శాఖ, ఆర్థిక గణాంక శాఖ, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్, హైదరాబాదు నగర పాలక సంస్థ మొదలైనవి ఎవరి వద్ద ఉన్నాయి? ఎవరు ఏ శాఖ గురించి చెప్పేదీ తెలియదు...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరు ఏ శాఖ గురించి చెప్పేది, డెలిగేట్ చేస్తూ ఉన్న వివరాలను పేపర్ సర్క్యులేట్ చేశారు.

ఎం. ఓంకార్:- ఎవరిని ఏ ప్రశ్న అడగాలి, రిప్రజెంటేషన్స్ ఇవ్వాలంటే ఎవరికి ఇవ్వాలి అనేది అయోమయంగా ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి వద్దగల పోర్ట్‌ఫోలియోస్‌కు సంబంధించి వారు జవాబు చెప్పేవి, డెలిగేట్ చేసినవి వివరాలతో పేపర్ ఇష్యూ చేశాము. అది సర్క్యులేట్ అయి ఉండకపోతే, సర్క్యులేట్ అయ్యేలా చూస్తాను.

(ఇంటరప్షన్స్)

*ఎం. ఓంకార్:-* సర్క్యులేట్ చేయడం ఒక భాగము. చేయిస్తామన్నారు. ధన్యవాదాలు. అసలు ఇన్ని పోర్ట్‌ఫోలియోస్ సి.ఎం. వద్ద పెట్టుకుంటే, పరిపాలన సాగుతుందా?

*శ్రీ ఎం. రఘుమారెడ్డి:-* అధ్యక్షా, మంత్రులను పరిచయం చెయ్యలేదు. సంప్రదాయానికి వ్యతిరేకంగా పోవడం మంచిది కాదు. దయచేసి పరిచయం చెయ్యండి. పార్లమెంటులో కూడా...

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-* మీకు సమాచారం పంపబడుతుంది.

*శ్రీ ఎం. రఘుమారెడ్డి:-* ఎవరు మంత్రులో, ఎవరు ఏందో ఎట్లా తెలుస్తుంది? సాంప్రదాయాన్ని ప్రక్కకు పెట్టడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు సభకు పరిచయం చెయ్యాలి. పోనీ ఆనవాయితీ లేదని అయినా చెప్పమనండి. లేదా?

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-* ఇది ఫస్ట్ టైం వచ్చిన క్యాబినెట్ కాదు. మధ్యలో మార్పులు చేస్తే, పరిచయం చెయ్యవలసిన అవసరం లేదు.

Do not stand on formalities. You know very well who are the Ministers. Please co-operate.

1– ## ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

*1750- *శ్రీ టి. సుందర రామిరెడ్డి:-* అధ్యక్షా, 5 మెగావాట్ల సామర్థ్యంతో రెండు ఉత్పాదక కేంద్రాలను స్థాపించేందుకు ఉద్దేశించడమయిందన్నారు. ధన్యవాదాలు. ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు. గత ఏడెనిమిది సంవత్సరాల నుంచే వస్తున్నది. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పథకం నివేదికను కేంద్ర విద్యుచ్ఛక్తి అథారిటీకి పంపడం చాలా సంతోషించవలసిన విషయమని అభిప్రాయపడుతూ కేంద్రం నుంచి త్వరగా ఆమోదము పొంది, త్వరగా యూనిట్స్ నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణపట్టణం వద్ద మరొక థర్మల్ పవర్ యూనిట్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? ఉంటే దాని వివరాలు చెబుతారా?

*శ్రీ కె. రోశయ్య:-* జవాబులోనే చెప్పాను. సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతి కోసం 12-4-90న పంపడం జరిగింది. గౌరవ సభ్యులు కృష్ణపట్టణం వద్ద అవకాశం ఉందా అని అడిగారు. దానికి సంబంధించి, నా వద్ద సమాచారం రెడీగా లేదు. తప్పకుండా అటువంటి అవకాశం ఉంటే, పరిశీలన చేయించి, ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయించి, పంపుతాము అనే మాట సభ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉత్పాదన కోసం, ఏ

మాత్రం, ఎక్కడ అవకాశం ఉన్నా కూడా ఏ అవకాశాన్ని కూడా జారవిడువకుండా సద్వినియోగం చేసుకుంటుంది. ప్రత్యేకంగా నీటిపైన ఆధారపడి, విద్యుత్ ఉత్పాదన చేయుడం, మిగతా వాటి కన్నా, తక్కువ ధర అవుతుంది కనుక శ్రద్ధ చూపుతున్నాము.

శ్రీ బి. సుందర రామిరెడ్డి:- ప్రతిపాదన పంపి 5 నెలలయింది. అప్రూవల్ ఇంకా రాలేదు. కనుక కేంద్ర ప్రభుత్వానికి రిమైండర్ పంపుతారా?

శ్రీ కె. రోశయ్య:- ఈ నెల 11వ తేదిన దేశం మొత్తం మీద గల విద్యుత్ శాఖా మంత్రులతో సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, ఎనర్జీ మినిస్టర్‌ని కలసి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. కేంద్రం వద్ద ఏవేవి పెండింగులో ఉన్నాయో, వాటి లిస్టు ఇచ్చి, వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని ప్రత్యేకంగా వారికి మనవి చెయ్యడం జరిగింది. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా అనుమతిని రాబట్టడానికి కృషి చేసి, పట్టుదలతో అనుమతి పొందడానికి కృషి చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

11.10 ఉ. **Sri K. Vidyadhara Rao (Chinthalapudi):-** Point of order. the Hon'ble Chief Minister can delegate the powers to other Ministers when he is not in the House. The convention of the House has been that when the Chief Minister is not in the House, other Ministers are delegated the powers, to reply.

**Mr. Dy. Speaker:-** You know perfectly well that even when the Chief Minister is there, delegation is there whether he is present or not, for the purpose of replies that delegation is there.

**Minister for Legislative Affairs Sri K. Bapi Raju:-** Sir, you allow me to clarify the position.

**Mr. Dy. Speaker:-** Not necessary.

**Sri K. Vidyadhara Rao:-** This is an important issue. When the Chief Minister is here and when the Chief Minister is making so many statements outside...

**Mr. Dy. Speaker:-** That is a different issue.

**Sri K. Vidyadhara Rao:-** The Chief Minister has been making many statements about the power generation. He can very well clarify the issue. When he is not here, we have no objection; the Hon'ble Minister for Finance can reply. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పవర్ విషయంలో ఒక సమాధానం ఇవ్వాలి.

**Mr. Dy. Speaker:-** There is no force or point in your argument.

You please allow Mr. Raghava Reddy to put a supplementary.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):- ఎన్నో పోర్ట్‌ఫోలియోస్ పెట్టు కొని...

(అంతరాయం)

కె. ప్రభాకరరావు (అమలాపురము):- ఈ సంప్రదాయాన్ని మీరే ప్రవేశ పెట్టారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబు నాయుడు గారూ విషయం వైటల్ ఇంపార్టెంట్ అయినా, లేకపోతే సాటిస్‌ఫ్యాక్టరీ ఆన్సర్ లేకపోయినా Chief Minister can intervene and clarify at any time. But, there is no such kind of procedure. పాయింట్ ఉన్న చోట రెయిజ్ చేయండి.

శ్రీ కె. లాపి రాజు:- స్పీకర్ సర్, క్రైండ్లీ ఎలొ మి...

శ్రీ కె. విద్యాధర రావు:- ముఖ్యమంత్రి గారు ఏ విధంగా చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇన్ని పోర్ట్‌ఫోలియోస్ పెట్టుకున్న ముఖ్య మంత్రి గారు దేనికీ సమాధానం ఇవ్వడం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి (నక్రికల్):- అధ్యక్షా, సోమశిల మినీ విద్యుత్ పథకంతో పాటు రాష్ట్రంలో ఎన్ని మినీ విద్యుత్ పథకాలు ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించింది? అవి ఎక్కడెక్కడ? ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉన్నాయి? సెంట్రల్ గవర్నమెంటుకు పంపించాలా? అక్కరలేదా?

శ్రీ కె. రోశయ్య:- నేను ఇందాక మనవి చేసినట్లుగా కొన్ని నీటి పైన విద్యుత్ ఉత్పత్తి చేయడానికి హైడల్ ప్రాజెక్టు మన దగ్గర ప్రపోజ్ చేసినవి, బొగ్గు విషయంలో థర్మల్ పవర్ జనరేటర్స్ కోసం - ఆ వివరాలు చెబుతాను. గ్యాస్ ఆధారంగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసేదానికి కొన్ని ప్రతిపాదనలు మనం కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మన రాష్ట్రంలో లభ్యం అవుతున్న గ్యాస్‌ను ఇదివరకు ఇచ్చిన విజ్ఞేశ్వరం కాకుండా అదనంగా ఇవ్వండని ప్రభుత్వం కొన్నేళ్లుగా కేంద్రం పైన వత్తిడి తెచ్చే దానికి ఇటీవల పార్లమెంటు సభ్యులందరితో కలసి మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితో రెండు సార్లు

మాట్లాడి ఉత్తరం వ్రాసిన తరువాత ఎట్టకేలకు 1.5 ఎం.సి.ఎం.డి గ్యాస్‌ను మనకు అదనంగా 1990-91లో ఇవ్వడానికి కమిట్‌మెంట్ ఇచ్చింది. 1.5 ఎం.సి.ఎం.డి అంటే రమారమి 400 మెగా వాట్లు గ్యాస్ ఆధారంగా మనం విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి అధికారం ఉంటుంది. ఇది కాకుండా ఎన్.టి.పి.సి. వారు కూడా అడిగాలు. ఈ రాష్ట్రంలో గ్యాస్ లభ్యం అవుతోంది కాబట్టి మేము కూడా పెడతామూ అని అన్నప్పుడు ప్రభుత్వం గతంలో ఉన్నటువంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఎన్.టి.పి.సి. వారికి కూడా మీరు కూడా అప్రోచ్ కండీ అని చెబుతూ ఎన్.టి.పి.సి కి 1.5 ఎం.సి.ఎం.డి గ్యాస్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మేము అడుగుతున్నది ఏమంటే రాష్ట్ర ప్రభుత్వానికి మీరు గ్యాస్ 400 మెగావాట్లకి ఇచ్చారూ ఎన్.టి.పి.సి వారికి కూడా 1.5 ఎం.సి.ఎం.డి ఈక్వల్ క్వాంటిటి ఇచ్చినందువల్ల వారు కూడా 400 మెగావాట్ల ప్లాంట్ పెడితే దానిలో మనకు వచ్చేది డివిజబుల్ షేర్ 26 శాతం మాత్రమే అవుతుంది అందువల్ల ఆనాటి పరిస్థితులలో ఎన్.టి.పి.సి కి అనుమతి ఇచ్చింది కూడా మాకు ఇవ్వండీ, మేము చాలా తీవ్రమయిన కొరతతో సతమతమవుతున్నాం - 8వ ప్లాన్‌తో మేము అడిషనల్ జనరేషన్ పెట్టుకుంటాము అన్న మాట ముఖ్యమంత్రి గారు మొన్ననే ప్రధాన మంత్రి గారికి లెటరు వ్రాసారు. నేను ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ గారిని కలసి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు వ్రాసిన ఉత్తరాన్ని బలపరుస్తూ వారికి చెప్పడం కూడా జరిగింది. ఎన్.టి.పి.సి కి ఇచ్చింది కూడా మనకు ట్రాన్స్ఫర్ చేస్తే విజ్జేశ్వరం 99 మెగావాట్లు గ్యాస్ ఆధారంగా ఏదయితే జనరేషన్ ప్రారంభం అయిందో ఇది కాకుండా మరొక 800 మెగావాట్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఎన్.టి.పి.సి ఇవ్వకపోతే మనకు 400 మెగావాట్లు మాత్రమే ఉంటుంది. బొగ్గు ఆధారంగా విశాఖపట్నంలో 500 మెగావాట్లు కెపాసిటీ కలిగిన రెండు జనరేటర్స్ సెట్స్ పెట్టుకొనే దానికి ఈ సంవత్సరం మనకు - ఆల్‌మోస్ట్ రిటెన్‌గా కాకపోయినా, మొన్నటి మీటింగులో క్లియర్ చేసారు. 1991-92 లో మరొక 1000 మెగావాట్లకి ఈక్వల్‌గా విశాఖపట్నం బొగ్గు ఆధారంగా క్లియరెన్సు ఇస్తాము అని కూడా కమిట్‌మెంట్ కావడం జరిగింది. ఇప్పుడు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అధారిటీ దగ్గర మరొక వత్తిడి చేసి క్లియరెన్సు చేయమని అడిగిన పెండింగ్ ప్రాజెక్టు జాబితాను చదువుతాను. కొత్తగూడెం స్టేజ్-6 ఎక్స్‌పాన్షన్ 210 మెగావాట్లు శక్తి కలిగినవి రెండు అడుగుతున్నాము. దీనికి కోల్ లింకేజ్ కోసం ప్రయత్నం చేస్తున్నాము. అలాగే రామగుండం స్టేజ్-2 210 మెగావాట్లు రెండు సెట్స్ పెట్టుకోవడానికి దీనికి కోల్ లింకేజ్, ముద్దనూరు రాయలసీమ థర్మల్ స్టేషన్ స్టేజ్ ఒకటి ప్రారంభం అయింది. అది అందరికీ తెలుసు. స్టేజ్-2 లో కూడా 210 మెగావాట్లు కలిగిన రెండు సెట్స్ పెట్టుకోవడానికి వారికి త్వరలో నివేదికలు ఇవ్వబోతున్నాము.

మాటగా వారికి చెప్పాము. డీటెయిల్డ్ నివేదిక ఇవ్వబోతున్నాము. ఇవి కాకుండా ఇప్పుడు కమిట్‌మెంట్ వారు ఇచ్చినవి కాకుండా మనం సెంట్రల్ అథారిటీకి రిపోర్టు సబ్మిట్ చేసినవి కాకినాడలో 300 మెగావాట్ల గ్యాస్ బేస్డ్ థర్మల్ స్టేషన్స్ పెట్టుకోవడానికి మాకు గ్యాస్ ఇవ్వాలని అడుగుతున్నాము. అలాగే రాజమండ్రిలో మరొక 300 మెగావాట్ల కెపాసిటీ కలిగిన సెట్ పెట్టుకోవడానికి గ్యాస్ ఇవ్వమని అడుగుతున్నాము. విజ్జేశ్వరం స్టేజ్-2 కాకుండా మరొక 300 మెగావాట్ల కెపాసిటీ కలిగిన సెట్స్ పెట్టుకోవడానికి కూడా అడుగుతున్నాము. హైడల్‌కి సంబంధించినంతవరకూ జూరాలలో 37 మెగావాట్లు కలిగిన 6 సెట్స్ పెట్టుకోవడానికి స్కీమ్స్ పెండింగ్‌లో ఉన్నాయి. నాగార్జునసాగర్ డ్యామ్ దగ్గర 25 మెగావాట్లవి 2 సెట్లు, సోమశిల దగ్గర 5 మెగావాట్లు కలిగినవి రెండు, వెలుగోడు - తెలుగు గంగకు సంబంధించి 2 సెట్స్ 5 మెగా వాట్ల కెపాసిటీ కలిగినవి - అధ్యక్షా, ఈ సందర్భంగా మరొక మాట చెప్పాలి. బలిమెల రమా రమి 15 సంవత్సరాలుగా ఒరిస్సా ప్రభుత్వంతో చిన్న అభిప్రాయ భేదం ఉండి మొత్తం అక్కడ రు. 15 కోట్ల వరకూ ఖర్చు పెట్టి పవర్ జనరేట్ చేసుకోకుండా ఉన్న రెండు సెట్స్ కూడా బెనిఫిట్ కావడానికి మొన్ననే బిజూపట్నాయక్ గారిని పర్సనల్‌గా కలిసి చెప్పినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నాకు టెలిఫోన్ చేసి ఒక రోజు వస్తే నేను కూర్చొని ఈ రెండు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాన్ని బలిమెల డ్యామ్‌కు సంబంధించి మాత్రమే కాకుండా వంశధార ఫేజ్-2 సబ్‌మర్షన్ ఉన్న వివాదాన్ని పరిష్కారం చేస్తాను, నో ప్రాబ్లమ్ అన్నారు. మేము ఇద్దరమూ కూర్చుంటే తప్పనిసరిగా ఈ సమస్య పరిష్కారం చేస్తామని అన్న మాట చెప్పారు. మన దగ్గర ఉన్నటువంటి ఎవెన్యూస్‌ని అన్నిటిని కూడా ఏ ఒక్కటీ వదిలి పెట్టకుండా రిపోర్టు తయారు చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పర్స్యూ చేస్తున్నాము.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, ముఖ్యమయిన విషయం. అసలు విద్యుచ్ఛక్తియొక్క విలువ ఏమిటో ఈ నాడు సమాజంలో ఎవరికీ తెలియనిది కాదు. అటువంటప్పుడు ప్రభుత్వం వారి మౌలికమైన విధానం ఏమిటి? విద్యుచ్ఛక్తి విషయంలో చెప్పడం చాలా అవసరం. గ్యాస్ వినియోగం చెప్పారు. గత ప్రభుత్వ హయాములో 99 మెగావాట్లు ఉత్పత్తి చేయాలన్నది కూడా నిర్ణయించింది అని సవినయంగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

విద్యుచ్ఛక్తి ఈనాడు సాధారణమయిన మానవుడు ఉపయోగానికి కూడా, జీవిత విధానానికి కూడా చాలా అవసరం. సామాన్య మానవుని యొక్క విధానాన్ని, అత నికి ఏర్పడే సమస్యను... (అంతరాయం)

**Mr. Deputy Speaker:-** When the Oppsition Leader is putting a question, you cannot disturb him.

**శ్రీ ఎన్.టి. రామారావు:-** సామాన్య మానవుడు వినియోగించుకొనే విధా నంలో స్పష్టంగా ప్రభుత్వం వారు తమ మౌలిక విధానం ఏమిటో తెలియ పరచవలసిన అవసరం ఉంది. రైతులున్నారు. చిన్నతరహా పరిశ్రమలున్నాయి. శ్రామికులూ, హరిజన వాడలూ ఉన్నాయి. పేద వారు ఉన్నారు. వీరందరూ ఉపయోగించుకొనే విధానాన్ని మనం అలవరుచుకోవాలి. విశాఖపట్నం విద్యు త్పత్తికి పరిశ్రమలు పెట్టాలన్నది ఇదివరకే ప్రభుత్వం నిర్ణయించిన విధానం.

(అంతరాయం)

**శ్రీ టి. జీవన్ రెడ్డి (*జగిత్యాల*):-** అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్...

(అంతరాయం)

11.20 ఉ. **శ్రీ ఎన్.టి. రామారావు:-** ఈ నాడు దీని విషయంలో మేము ప్రయత్నం చేశాము. కాంగ్రేస్ హయాంలో వారు లింకేజ్ యివ్వలేదు. సబ్‌స్టాన్స్ ఇచ్చారు. ఈ నాడు ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసిన విధానం వున్నది? ప్రజలలో అనుమానం వున్నది. ప్రత్యేకంగా వ్యక్తులకు ఇస్తారు. ఈ నాడు ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తున్నదనే అనుమానం వున్నది. కాబట్టి ఈ నాడు ప్రభుత్వ విధానం ఏమిటి? ప్రభుత్వం నిర్వహిస్తుందా? ఖర్చు పెడుతుందా? లేకపోతే ధనిక వర్గానికి, వారి, వారికే ఖర్చు పెడుతుందా అని మాత్రం స్పష్టంగా అడుగుతున్నాను. కాబట్టి దీని విషయంలో వారి విధానం తెలియజెప్పడం అవసరమని భావిస్తున్నానని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

**Mr. Deputy Speaker:-** Now the Hon'ble Minister will reply.

**Sri. K. Vidyadhara Rao:-** Regarding the power generation, what is the policy of the Government?

(ఇంటరప్షన్)

**శ్రీ ఎం. రఘుమారెడ్డి:-** హౌస్‌లో సైలెన్స్‌గా వుండవలసిన అవసరం వున్నది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడేప్పుడు నిశ్శబ్దంగా వుండవలసిన సాంప్రదాయం వున్నది. అలాంటప్పుడు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడేప్పుడు అధికార పక్షం వారు అంతరాయం కలిగించవచ్చా చెప్పండి మీరే.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇప్పుడే తమ చేంబర్‌లో జరిగిన సమావేశంలో విద్యుచ్ఛక్తిని గురించి కూడా ఈ శాసన సభలో చర్చించాలనే మాట చెప్పారు. ప్రతిపక్ష నాయకులు వారి పాలసీ ఏమిటని అడుగుతున్నారు ఇది క్వశ్చన్ అవర్‌లో వచ్చే సమాధానం కాదు. చాలినంత సమయం తీసుకొందాము. డిస్కస్ చేద్దాము. ఒక్క మాట మాత్రం చెప్పగలను. గత 6 సంవత్సరాలుగా ఈ రాష్ట్రం విద్యుత్ ఉత్పాదనలో నిర్లక్ష్యం చేసి కారు చీకటిగా, ప్రతి రోజు అమావాస్య మాదిరి వుండేటట్లు చేస్తే...

(అధికార పక్షం నుండి షేమ్, షేమ్ అనడం, బల్లలు చరచడం జరిగింది)

(ప్రతి పక్షం నుండి అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- జవాబు చెప్పనియ్యండి. సహనం లేకపోతే ఎలా.

(అంతరాయం)

**Mr. Deputy Speaker:-** Let calm atmosphere prevail in the House.

**Sri. K. Vidyadhara Rao:-** Can a Minister enter into a controversy when the Opposition is seeking clarification. It is the Minister that opened the Pandoras Box. The question related to Nellore District

**Mr. Deputy Speaker:-** the question is out of the purview of the subject we are discussing.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు వున్నప్పుడు సమాధానం చెబితే బాగుంటుంది. అడిగిన ప్రశ్న ఒకటయితే రోశయ్యగారు చాలా ఉదార భావంతో, ఎంతో విశాలంగా, ఎంతో దయతో ఈ సభకు సమాధానం చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, రామారావుగారు జనరల్ పాలసీ విషయం అడిగారు. ఆయన అడగడం కూడా ఔట్ ఆఫ్ ది పర్‌వ్యూ క్వశ్చన్. ఆయన చెప్పేది కూడా ఔట్ ఆఫ్ ది పర్‌వ్యూ క్వశ్చన్స్..

శ్రీ కె. విద్యాధరరావు:- నో, నో. దయచేసి వినండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పుడు పోలీసుల వద్ద మినీ విద్యుత్ గురుంచిన ప్రశ్న. పెద్ద స్కోప్. జనరల్ పాలసీ మీద వారు అడిగారు. పెద్ద వారు అడిగారు గదా అని వారిని జవాబు చెప్పమన్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- నాదొక క్లారిఫికేషనండి.

శ్రీ రోశయ్య:- గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు పార్లమెంటరీ వేసి ఏ ఏ

ప్రాజెక్టులు పెండింగ్‌లో వున్నాయని అడిగారు. నేను దానికి సమాధానం చెప్పాను. అంతే కానీ నా అంతట నేను చెప్పలేదు. రెండవది నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను తప్ప ప్రశ్న వేయలేదు. ఇంకో డైవర్షన్ లేదు. I am only explaining the position.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పిన జవాబులో గత ప్రభుత్వ వైఫల్యం అని చెప్పారు. Let that be withdrawn.

శ్రీ కె. రోశయ్య:- నాట్ అట్ ఆల్. ఈ ప్రభుత్వం మీద ప్రజలలో చాలా అపోహలు వున్నాయని ప్రతిపక్ష నాయకులు అన్నారు. నేను చెబుతున్నది చిమ్మ చీకట్లు అమావాస్య కమ్మితే వాటిని తొలగించి వెలుగులు విరజిమ్మడానికి ప్రయత్నం చేస్తున్నామని. అది కూడా తప్పేనా?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- విద్యుత్ ఉత్పత్తిలో ప్రభుత్వ విధానం ఏమిటని అడుగుతే, జవాబు చెప్పకుండా ఏమి మాట్లాడుతున్నారయ్యా?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, నాదొక క్లారిఫికేషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎలక్ట్రిసిటీ మీద చాలా నోటీసులు వున్నాయి. వేరే డిస్కషన్ కూడా అడిగారు. మరల, మరల ఆ సబ్జక్ట్ మీదే ఎందుకు? The scope of the question is very narrow.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- హౌస్‌ను స్మూత్‌గా రన్ చేయడం కోసం కొన్ని ప్రిన్స్‌పుల్స్ పెట్టుకొన్నాము. లీడర్ ఆఫ్ ది హౌస్ కానీ, అపోజిషన్ లీడర్ కానీ మాట్లాడేప్పుడు ఎవరు ఏమి అభ్యంతరం పెట్టకుండా వుండాలి. రామారావుగారు ప్రశ్న అడగడానికి కొంత క్లారిఫికేషన్‌తో ప్రశ్న డిగారు, సమాధానం చెప్పవచ్చు. ఇప్పుడు లేకపోతే తరువాత చెబుతామని చెప్పవచ్చు. రోశయ్యగారు కాంట్రవర్షియల్. పాయింట్ చీకటి అది, ఇది అని అన్నారు అనుకొంటే మళ్లీ కాంప్లికేషన్స్

(అంతరాయం)

కానీ అంతమాత్రం చేత హౌస్ యొక్క వాతావరణాన్ని ప్రక్కదారులు పట్టించేటట్లు సమాధానం చెప్పకుండా వుంటే క్లారిఫికేషన్ వచ్చే పరిస్థితే ఉత్పన్నం కాదు. I do agree. We have got certain views. You may have certain views and we may have certain differences. Anybody can question anything and anybody can answer. నా అభిప్రాయం హౌస్‌ను స్మూత్‌గా రన్ చేయడం కోసం ప్రయత్నం చేయాలి. మనం బి.సి.సి.లో ఏమి అనుకొన్నామో ఆ అభి

ప్రాయంతో ఇక్కడకు రావాలి. రోశయ్యగారిని కూడా నేను కోరేది ఏమిటంటే దయచేసి కాస్త ఓపికగా, ప్రశాంతంగా సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు నాగేశ్వరరావుగారు ఏ మాట అయితే చెప్పారో ఆ మాటలో నేను నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను. ఇందాక ఛేంబర్‌లో మాట్లాడుకొన్నప్పుడు నేను చెప్పాను ఏమిటంటే విద్యుచ్ఛక్తి మీద త్వరగా పాలసీ గురించి డిస్కస్ చేయాలని అన్నారు కాబట్టి ఆ వివరాలన్నీ అప్పుడు డిస్కస్ చేద్దామని అంటూ నాకు [illegible] మాట అన్నారు. ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంతా అది మరల, మరల [illegible] ఎద్దు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రికార్డు సరిచేసుకోవలసిన అవసరం వున్నది. లేకపోతే అపోహలు కలిగే ప్రమాదం వున్నది. నేను ఏదో పొరపాటుగా అన్నానని కాదు. ప్రభుత్వ విధానం మీద చాలా అపోహలు వున్నాయని వారు అన్నారు. అది నిజం కాదు. చర్చించుకొందామని ముందే చెప్పి, [illegible] చేశారని చెప్పాను. దానిలో తప్పు ఏమిటి?

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రివర్యులు [illegible] సమాధానం చెప్పాలనే దాని మీద చాలా [illegible] వున్నది. సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. ప్రశ్న ఏదైనా [illegible] గురించి. గౌరవనీయ సభ్యులు రాఘవరెడ్డిగారు ఏదో అడిగితే వారికి [illegible] answered. Definitely, the Opposition has got the right to seek clarification. Because so many controversial statements have come. We wanted clarification. What is the policy of the Government regarding power generation? Are you going to give it to individuals or will it be under Public concern?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దాని మీద నోటీసులు వున్నాయి

శ్రీ కె. విద్యాధర రావు:- అది కాకండి, వారు [illegible] రాష్ట్రానికి [illegible] రాష్ట్రానికి [illegible] ప్రభుత్వానికి [illegible] గృహాలం తొలగించాలి [illegible]. It is he who is responsible for all these things.

Mr. Deputy Speaker:- Let him complete. Don't interrupt.

Sri K. Vidyadhara Rao:- Sir, you admonish the Minister.

11.30 Sri K. Bapiraju:- Mr. Speaker Sir. Kindly bear with [illegible]... నేను యిక్కడ శాసన సభ వ్యవహారాల మంత్రిగా వున్నాను. విద్యాధరరావుగారి ఆరోగ్యము విషయం కూడ నాకు పర్సనల్‌గా తెలుసు.

వారు హార్ట్ పేషంట్. కాబట్టి లెజిస్లేటివ్ బిజినెస్ ఎంత అవసరమున్నా, వారి ఆరోగ్యం కూడ ముఖ్యం. అందుకని బ్రీఫ్లీగా మాట్లాడుమని నా కోరిక.

శ్రీ వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నా చిన్న విజ్ఞప్తి ఏమంటే, నాగేశ్వర రావు గారు చెప్పారు ఇందాక - గత సెషనులోనే ఫ్లోర్ లీడర్సు మీటింగు సందర్భములో, ముఖ్యమంత్రి గారు హాజరు అయిన సందర్భములో, యిక్కడ సభా నాయకుడు గాని ప్రతిపక్ష నాయకుడు గాని మాట్లాడేప్పుడు, అది రిలవెంటా, రిలవెంట్ కాదా అనేది తమరు చెప్పాలి తప్ప హౌస్‌లో మరొకరు జోక్యం కలిగించుకోకూడదని స్పష్టంగా చెప్పారు.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పే దానిలో వాస్తవం వుంటే స్వీకరించండి, లేకపోతే మానివేయండి. అందుకని నేను చెప్పేది - సభా నాయకులు ముఖ్యమంత్రి గారు మాట్లాడినా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడినా గౌరవం పాటించాలి. అట్లాగే గౌరవనీయ మంత్రి రోశయ్యగారికి నేను చెప్పేది ఏమంటే, వారు అనుభవజ్ఞులు, వారి సమాధానాలు రెచ్చగొట్టే పద్ధతిలో వుండకూడదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి పాటించాలి. ఇకముందు నుండి అయినా పాటించేట్లు అధ్యక్షులు వారు చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఇంత వివాదానికి దారి తీసింది కేవలం చిన్న సమాధానం. ఈ విద్యుచ్ఛక్తి ఉత్పాదన విషయములో మీరు ప్రైవేటు ఇండివిడ్యువల్స్‌కు ప్రాధాన్యం యిచ్చి వారి సొత్తు చేయబోతున్నారా లేకపోతే ప్రభుత్వ రంగములో దీనిని నిర్వహిస్తారా?

మిస్టరు డిప్యూటీ స్పీకరు:- వేరే నోటీసెస్ యిచ్చారు, అవి అడ్మిట్ అయి వున్నాయి. వస్తాయి. because that is outside the purview of the subject.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు లేచారు సమాధానం చెప్పడానికి.

**Mr. Deputy Speaker:-** It does not pertain to the question. There are already notices about that. They are all admitted.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు విద్యుత్ ప్రాజెక్టుల వివరాలు చదివి మేము తీసుకుంటున్నామని చెప్పారు. అయితే ప్రైవేటు రంగములో ఎన్ని ప్రాజెక్టులు తీసుకుంటున్నారు, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యములో ఎన్ని ప్రాజెక్టులు ప్రారంభించారనేది చెప్పాలి. రెండవది, సోమశిల ప్రాజెక్టు 1977లో తయారు అయింది. దానికి సంబంధించిన మినీ విద్యుత్ ప్రాజెక్టుకు ఎస్టిమేట్సు ఎప్పుడు తయారు చేశారు? ఎన్ని మెగావాట్స్

ఉత్పత్తి అవుతుంది? ఎప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు? దానికి ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ఏక కాలములో ప్రాజక్టు తీసుకున్నప్పుడే ప్రారంభించి వుంటే విద్యుచ్ఛక్తి ప్రొడ్యూస్ అయ్యేది. అదే విధంగా కండలేరు వుంది. దానికి కూడ మినీ విద్యుత్ ప్రాజక్టు ప్రారంభించడానికి ఎస్టిమేట్సు వేసి వెంటనే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారా? ఈ విషయాలు అన్ని దయచేసి స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య:- వారు యిచ్చినటువంటి సలహా - కండలేరు మీద గాని మరొక చోట గాని ఎక్కడైనా సరే, ఏ మాత్రము 5 మెగావాట్లకు గాని 3 మెగావాట్లకు గాని పవరు జనరేషన్‌కు అవకాశం వున్నా వదిలిపెట్టే ప్రశ్నే లేదు. నాటిని యిన్వెస్టిగేట్ చేయించి రిపోర్టు ప్రిపేరు చేయించి ఫీజిబులిటి వుంటే తప్పకుండా టేకప్ చేద్దాము. ప్రతి మెగావాట్ జనరేషన్‌ను కలుపుకుంటూ పోతే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని నమ్మే వారిలో నేను ఒకరిని. సోమశిలకు సంబంధించినంతవరకు, యితి 2.21 టి.యం.సి. వాటరుతో మొదట మొదలు పెట్టబడింది. అది మామూలుగా విద్యుత్ ఉత్పత్తి కొరకు కాదు. విద్యుత్ ఉత్పత్తి అనేది తరువాత వచ్చిన ఆలోచన. వాటి అన్నిటి వివరాలు వర్కవుట్ చేసి 12-4-90 తేదీనాడు కేంద్రములో వున్న సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటికి నివేదికను సమర్పించడం జరిగింది. కాకపోతే అంతకు ముందు దాని గురించి ఎప్పుడు ప్రారంభించారంటే నావద్ద యిన్ఫర్మేషను లేదు. రెండవ ప్రశ్న. ఇంతవరకు నేను వివరించిన ప్రాజక్టులు ఏవైతే వున్నాయో, వాటిలో ప్రైవేటు రంగములో ఎన్ని వచ్చాయంటే...

మిస్టరు డిప్యూటీ స్పీకరు:- అది అక్కర లేదు.

శ్రీ కె. రోశయ్య:- అసలు యింతవరకు కూడ అవి అన్ని సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి ముందు క్లియరెన్సు కొరకు అడుగుతున్న ప్రాజక్టు వివరాలు. సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి నుండి క్లియరెన్సు వచ్చిన ప్రాజక్టులు కొన్ని వున్నా కూడ, యింతవరకు దేనిని ఎవరికి యివ్వడానికి నిర్ణయం జరుగ లేదు. ఆ వివరాలు రేపు చర్చిస్తామన్నారు గాబట్టి ఆ వివరాల జోలికి పోవడం లేదు. కాని కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శక సూత్రాలను ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో విద్యుత్ కొరతను తీర్చడానికి అన్ని రాష్ట్రాలకు పంపించడం జరిగింది. వారు పంపించిన గైడులైన్సు గాని, యీ ప్రభుత్వ ఆలోచన గాని, మిగతా రాష్ట్రాలలో వున్న ప్రభుత్వాల ఆలోచనలు గాని, సమగ్రమైనటువంటి చర్చ పెట్టుకున్నప్పుడు వారి ముందు పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రానికి ప్రధానమైనటువంటి సమస్య. మంత్రిగారు హైడల్ బేసిస్, థర్మల్ బేసిస్ జనరేషను గురుంచి

చెప్పారు. గతములో యీ జల విద్యుత్ మీద చాలా ఆధారపడి వుండడం వల్ల రాష్ట్రానికి కొంత నష్టం జరిగింది. థర్మల్ హైడల్ జనరేషను మధ్య 3:1, 2:1 అని నార్మ్స్ యిప్పుడే ఫిక్స్ చేసుకుంటూ పోకపతే, బడ్జెటులో కేటాయించిన తరువాత వర్షాలు లేకపోయినా, నీరు లేకపోయినా రాష్ట్రానికి ప్రమాదకర పరిస్థితి వచ్చే అవకాశం వుంది. కాబట్టి ప్రపోర్షన్ మేంటేన్ చేయడానికి - బిట్వీన్ థర్మల్ అండ్ హైడల్ - దాని గురించి డిస్కస్ చేయడానికి ఆల్ పార్టీ మీటింగ్ పెట్టేస్తేయితే బాగుంటుంది. లేకపోతే డబ్బు అందా ఖర్చు చేసిన తరువాత తీవ్రమైనటువంటి నష్టానికి గురి కావలసి వుంటుంది. అందుకని గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అఖిలపక్ష సమావేశాన్ని పిలుస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- గౌరవ విద్యాసాగర రావు గారు చెప్పిన దానికి - 60 హైడల్ పవరు వుండాలి, 40 థర్మల్ పవరు వుండాలి, యిది అంగీకృతమైన రేషియో. కాని దురదృష్టవశాత్తు మన రాష్ట్రములో యీ మధ్యన అది రివర్స్ అయింది. ఏమైనప్పటికీ కూడ యివాళ ఆ రేషియోను తీసుకురావడానికి ప్రయత్నం చేసేప్పుడు మనకున్నటువంటి జల వనరులు ఏమిటీ, వాటి ద్వారా ఏ మేరకు మనం వుత్పత్తి చేసుకోగలమనేది చూడడం జరుగుతుంది, అయితే యీ రేషియో దానిని మేంటేన్ చేయడానికి థర్మల్ పవర్ ప్రాజక్టును నిర్లక్ష్యం చేయడానికి అవకాశం లేదు. మనకున్నటువంటి నీటి వనరులు పరిమితంగా వున్నాయి. బొగ్గు వనరులు బాగా వున్నా కూడా వాటికి కూడ ఒక లైము లిమిట్ వుంటుంది. అందువల్ల ఏ రకంగా విద్యుత్పాదన కొరకు అవకాశం వుంటే ఆ రకంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇదే సందర్భములో ఒక మాట. హైదరాబాదులో వున్నటువంటి మునిసిపల్ వేస్ట్ నుండి కూడ పవర్ జనరేట్ చేయడానికి ఒక స్కీము వచ్చింది. దాని విషయములో కూడ కార్పొరేషనుతో ప్రయత్నం చేస్తున్నాము. అంటే నాన్ కన్వెన్షనల్ మెథడ్స్, కన్వెన్షనల్ మెథడ్స్ ద్వారా, ఏ రకంగా అయినా ఒక మెగా వాట్ విద్యుత్పాదనకు అవకాశం వున్నా ఆ ప్రయత్నం విరమించుకోకుండా సంపూర్ణమైనటువంటి ప్రయత్నం చేస్తున్నామనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఒక మీటింగు ఏర్పాటు చేయండి, అఖిలపక్ష సమావేశము ఏర్పాటు చేయండి. డిస్కస్ చేయవచ్చు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు:- ఆల్ పార్టీస్ రిప్రజెంటేటివ్స్‌ను పిలిచి డిస్కస్ చేస్తారా యీ సబ్జెక్ట్ గురించి అని అడుగుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అనేక సమావేశాలు పెట్టాము. ఈసారి ఎప్పుడైనా ముఖ్యమంత్రి గారు, వారితో మాట్లాడేప్పుడు దీనిని కూడ కలిపి మాట్లాడుదాము, మాకు అభ్యంతరం లేదు.

# నాగార్జునసాగర్ వద్ద అణు విద్యుత్ కేంద్రము

2–

*1186–సర్వశ్రీ కె. రామచంద్రరాజు (ఉండి), డి. శివరామరాజు (అత్తిలి), ఎస్. సత్యనారాయణరావు (అవనిగడ్డ):–ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ వద్ద అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను విరమించుకున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికి గల కారణాలేమి?

శ్రీ కె. రోశయ్య:-

(అ) లేదండి, నాగార్జునసాగరు వద్ద అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఇంకా తెలియవలసి వుంది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

11.40 ఉ. శ్రీ కె. రామచంద్ర రాజు:- అధ్యక్షా, నాగార్జున సాగర్‌వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని పెట్టడానికి గత ప్రభుత్వం తీర్మానం చేసింది. తరువాత ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలంతా ఇది అక్కడ పెడితే ఆ ప్రాంతానికి తీరని నష్టం జరుగుతుంది, నాగార్జునసాగర్ ప్రాజక్టుకు నష్టం జరుగుతుందని ఆందోళన చేయడం జరిగింది. మన రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతంలో ఎక్కడైనా పెడితే బాగుంటుందని వారు ఆందోళన చేయడం జరిగింది. దాని మీద కేంద్ర ప్రభుత్వం వేరేచోట ఎక్కడైనా దానిని పెట్టడానికి ఆలోచన ఉందా? దానిని ఎక్కడైనా వేరేచోట పెట్టడానికి ప్రతిపాదనలు పంపించారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఇందాకా మనవిచేసినట్టుగా విద్యుత్ ఉత్పాదనకు ఇది కూడా ఒక మార్గం. ఈ మార్గంలో నాగార్జునసాగర్ వద్ద వెయ్యి మెగావాట్ల పవర్ జనరేట్ చేసుకోవాలనే ప్రయత్నం చాలాకాలం క్రితం ప్రారంభం అయింది. 16-8-1983వ తేదీన ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ దీనిని త్వరితగతిన రూపకల్పన చేయాలని కోరింది. తరువాత గతంలో 22-10-88వ తేదీన ఆనాటి ముఖ్యమంత్రిగారు, అనాటి ప్రధానమంత్రిగారిని ఈ న్యూక్లియర్ పవర్ స్టేషనును నాగార్జునసాగర్ ఏరియాలో నిర్మాణం చేయడం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ కొంతమంది సైంటిస్టులు ఇది ప్రమాదకర

రమనే అభిప్రాయాలు వ్యక్తం చేసారు, వాటిని కూడా దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలనే మాట చెప్పారు. ఇటీవలే మన ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఆటమిక్ పవర్ కార్పొరేషను చైర్మన్ అయిన శ్రీ అయ్యంగార్ గారు వచ్చి స్వయంగా మాట్లాడి వెళ్లారు. ముఖ్యమంత్రిగారు కూడా వారితో విస్తృతంగా మాట్లాడారు. సోవియట్ రష్యాలో ఒక ఆటమిక్ పవర్ స్టేషనులో ప్రమాదం జరిగిందనే కారణంగా మనం అసలు ఆటమిక్ పవర్‌కే వెళ్లకూడదనే వాదన కొంతమంది చేస్తున్నప్పటికీ అది మనం అంగీకరించగలిగింది కాదు. ఎందుకంటే విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి, రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి, కార్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో వెళుతూ ఉంటే ప్రమాదం జరిగింది కనుక మనం విమానం ఎక్కడం, రైలు ఎక్కడం, కారు ఎక్కడం అని అనడం ఎంత అనాలోచితంగా ఉంటుందో ఒకసారి ఆలోచించండి. ప్రపంచంలో ఎక్కడో ఒక ప్రమాదం జరిగింది. కేవలం ఆటమిక్ పవర్ మీద ఆధారపడి వారి అవసరాలు తీర్చుకొంటున్న దేశాలు కూడా ఉన్నాయి. రెండు వాదనలు విన్న తరువాత కూడా మరో ఆటమిక్ పవర్ జనరేషనుకు ప్రాధాన్యత ఇచ్చి సాధించుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇదేకాకుండా వారు మరికొన్ని స్థలాలు పరిశీలన చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న కొవ్వూర్ల, కొవ్వాడ, బోరుబందర - ఈ మూడు ప్రదేశాలను ఒక ఎక్స్‌పర్ట్సు కమిటీ వెళ్లి స్టడీచేసి ఇవి కొంచెము పరిశీలన చేయడానికి అనువైన ప్రదేశాలని చెప్పారు. అలాగే గుంటూరు జిల్లాలో ఉన్నటువంటి లంకవానిదిబ్బ కూడా అనువుగా ఉంటుందని మన రాష్ట్ర ప్రభుత్వం తరపున నియమించిన ఎక్స్‌పర్ట్సు కమిటీవారు అభిప్రాయం వెలిబుచ్చారు. మొన్న చైర్మన్‌గారితో ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు నాగార్జునసాగర్ ప్రాజక్టు వద్ద దీనికి అనుమతి ఇస్తూ వీలైనంత త్వరలో రెండవ ప్రాజక్టు సమ్‌వేర్ ఇన్ శ్రీకాకుళం జిల్లాలో కూడా మీరు చూసి అనువైనచోట ఇవ్వాలనే మాట చెప్పారు. ఇది తప్పకుండా సాధించుకొనడానికి గౌరవసభ్యులు తోడ్పడితే ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

*శ్రీ డి. శివరామ రాజు*:- ఈ అణువిద్యుత్ కేంద్రానికి మేము వ్యతిరేకం ఏమీ కాదు. సోవియట్ రష్యాలో . ప్రమాదం జరిగింది. ఎక్కడో విమాన ప్రమాదం జరిగితే మరల విమాన ప్రయాణం మానివేస్తామా అని మంత్రిగారు చెప్పారు. రష్యాలోనే కాదు, అమెరికాలో కూడా అనేక వందల సార్లు ఈ ప్రమాదాలవల్ల అణువిద్యుత్ కేంద్రాలు ఆపివేసారు. ఇండియాలోని తారాపూరులో ఎన్నో దుర్ఘటనలు జరిగాయి. భారతదేశంలో నాగార్జునసాగర్ చాలా మంచి ప్లేస్ అని, ఎక్స్‌పర్ట్సు చెప్పడం జరిగింది. కాని అక్కడ ప్రమాదం జరిగితే నాగార్జునసాగర్ ప్రాజక్టు బీటలు వారుతుంది. అది కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఎక్కడ ప్రమాదం లేదో అక్కడ ప్లేస్ ఎంచుకొని వ్యవహరించాలి. నిన్న

కాక మొన్న మీరు విజ్జేశ్వరం వెళ్లి ప్రారంభోత్సవం చేసారు. కృష్ణా బేసిన్‌లో, గోదావరి బేసిన్‌లో కావలసినంత గ్యాస్ ఉంది. ఆ ప్రకారంగా మనం ఇంప్రూవ్ చేసుకోవాలి. అందుచేత ప్రమాదం లేని పద్ధతిలో ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ కె. రోశయ్య:- సోవియట్ రష్యాలోని చర్నోబిల్ అనేచోట ప్రమాదం జరిగిన తరువాత దానిమీద ఒక వివాదం చెలరేగింది. ఇప్పటికి కూడా శ్రీ రాజుగారు చెప్పినటువంటి అభిప్రాయం లేకపోలేదు. నేను ఇప్పుడే మనవిచేసాను. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి, ఈనాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నటువంటి శ్రీ రామారావు గారు 22-10-1988వ తేదిన కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాస్తూ, ఈ హెచ్చరికలు అన్ని ఉన్నాయి, వీటన్నింటినీ దృష్టిలో ఉంటుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఈ ప్రాజక్టుకు అనుమతి ఇవ్వాలనే మాట కోరారు. అలాగే ఈవేళ మనందరి అభిప్రాయం కూడా. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం కూడా అదే. కొందరు అది పనికి రాదని చెబుతున్న మాటలు వినము అని, మేము పట్టించుకోము అని చెప్పడం లేదు. వాటిని వింటూ అవి కూడా కేంద్రానికి చెప్పి, ఎక్స్‌పర్ట్సుకు చెప్పి అటువంటి ప్రమాదానికి ఆస్కారం లేకుండా జాగ్రత్త తీసుకొంటూ ఈ ప్రాజక్టును తీసుకొని వద్దామనే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎన్. సత్యనారాయణ:- అక్కడ ప్రమాదం ఉందని, దానిని ఇంకొక చోటకు మార్చాలనే ప్రతిపాదన ఏమైనా పంపించారా?

శ్రీ కె. రోశయ్య:- అనేకచోట్ల పరిశీలన చేసిన తరువాత నాగార్జునసాగర్ ప్రాజక్టు ఏరియాలో అది బెస్టు అనే అభిప్రాయం ఇప్పటికీ ఉంది. అక్కడ నెలకొల్పుతూ మరొకటి ఆల్టర్‌నేటివ్‌గా సెకండు ఆటమిక్ పవర్ స్టేషనును సాధ్యమైతే శ్రీకాకుళం జిల్లాలో - నేను ఇందాకా మెన్షను చేసినట్లు నాలుగు, మూడు ప్రదేశాలలో చూడమనే మాట కోరాము. సాగర్‌ను తీసివేసి దానికి ఆల్టర్‌నేటివ్‌గా ఇంకొక సైటును సజెస్టు చేయలేను.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- నాగార్జునసాగర్ దగ్గర అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నప్పుడు, గత ప్రభుత్వం ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ తీసుకున్నప్పుడు నల్గొండ ప్రజలు అణువిద్యుచ్ఛక్తి విమోచనా సమితిని ఏర్పాటుచేసి పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించిన సంగతి ఈ ప్రభుత్వానికి తెలుసా? అది అక్కడ ఏర్పాటుచేస్తే నల్గొండకు వచ్చే లెఫ్ట్ కెనాల్ నీరు కలుషితం అవుతుందని, దానివల్ల పంటలు కూడా నష్టం అవుతాయని సైంటిస్టులద్వారా రిపోర్టు వచ్చిన మాట వాస్తవమా? అలాగే నాగార్జునసాగర్ డామ్‌కు కూడా భవిష్యత్తులో డామేజ్ అయ్యే అవకాశం ఉందని చెప్పిన మాట వాస్తవమా? ఈ పరిస్థితుల దృష్ట్యా అప్పటి ప్రభుత్వం వాటిని ఆలోచించి సేఫ్టీ ఉందని భావిస్తేనే దీనిని

తీసుకోండని కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఈ విషయం గురించి పార్లమెంటులో క్వశ్చన్ కూడా వచ్చింది. పార్లమెంటులో కూడా ఇదే సమాధానం చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం త్వరపడి నల్గొండ ప్రజలకు నష్టం జరిగే విధంగా ఏ చర్య తీసుకున్నా నల్గొండ ప్రజలు సహించరని మనవిచేస్తున్నాము. నాగార్జునసాగర్ దగ్గర కాకుండా సీ షోర్ దగ్గర పెట్టాలని ఏదైతే ప్రతిపాదన ఉందో దానిని చేబట్టాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. *ఓంకార్*:- అధ్యక్షా, నేను ప్రశ్న వేయడం లేదు, ఒక సబ్ మిషను. ఈ సమస్య ఆరంభమైనప్పటినుంచి ఇంతవరకు అసెంబ్లీలో వింటున్నాము. మన ఎన్విరాన్ మెంటల్ సైంటిస్టు మనం ఉలికి పడే విధంగా, భయపడే విధంగా నానా గందర గోళంగా తప్పుడు స్టేట్ మెంట్సు ఇస్తున్నారు. పెద్దలు శ్రీ రఘుమారెడ్డిగారు వెలిబుచ్చిన విధంగా ప్రమాదాలు ఏమీ లేవు. దానికి ఎగనామం పెట్టే ఉపాయం చేయకండి. ఇదివరకు ఆలోచించి నాగార్జునసాగర్ దగ్గర అణువిద్యుత్ కేంద్రం పెట్టడం అన్ని విధాలా ఉపయోగకరమని అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. అప్పుడు కొంతమంది ఉత్తమోత్తమ మైన సైంటిస్టులను తీసుకొని వచ్చి అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుల ముందు డిటెయిల్సు పెట్టి చర్చించి ఆమోదించిన తరువాత దీనిని తిరగతోడకండని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. *రోశయ్య*:- ఈ భయాలకు ఆస్కారం ఉండకూడదని మన అభిప్రాయం. ఎక్స్‌పర్ట్సులో కొందరు ఈ రకమైన వాదన చేస్తున్న మాట వాస్తవం. ఎక్కడైతే సోవియట్ రష్యాలో ప్రమాదం జరిగిందో ఆ సోవియట్ రష్యాలో ఇప్పుడు ఇంప్రూవ్డ్ డిజైన్సుతో వెయ్యి మెగావాట్సు కెపాసిటీ కలిగిన 7 ఆటమిక్ పవర్ స్టేషన్సు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు డిజైన్సు ఇంప్రూవ్ అయినాయి, టెక్నాలజీ ఇంప్రూవ్ అయింది. ఇదివరలో జరిగినటువంటి ప్రమాదానికి ఆస్కారం లేకుండా నిర్మాణం చేసుకోవచ్చు. దీనిమీద ఎవరికీ భయాలు, సందేహాలు ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాము.

ఉ. 11.30 శ్రీ *జీవన్ రెడ్డి*:- నాగార్జునసాగరు వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నదని తెలిసి కూడా గత ప్రభుత్వ కాలములో నాగార్జునసాగరు వద్ద 500 యకరాల భూమిని అంతర్జాతీయ ముఠాలతో సంబంధం ఉన్న మహర్షి మహేష్ యోగికి సెంట్రల్ హోం డిపార్టుమెంటు వద్దు అని ఆదేశాలు యిచ్చినప్పటికి భూమిని ఎలాట్ చేయడానికి నిర్ణయము చేసిన మాట వాస్తవమేనా? దాని గురించి పరిశీలన ఉందా?

శ్రీ కె. రోశయ్య:- వారు అడిగినటువంటి సప్లిమెంటరీ ఈ ప్రశ్నకు సంబంధం కాదు. వారు సపరేట్‌గా ప్రశ్న వేస్తే సమాధానం వస్తుంది.

డా. యం.వి. మైసూరారెడ్డి (కమలాపురము):- నాగార్జునసాగరు వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయంలో చాలామంది సభ్యులు అనుమానాలు. భయాందోళనలు వ్యక్తము చేస్తున్నారు. రాయలసీమలో యిటువంటి భయాందోళనలు ఉండవు. కాబట్టి రాయలసీమ ప్రాంతములో ఇటువంటి అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రిగారు సర్వే చేయించి అక్కడ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- వారు ఆఫరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. దీనిని ఏర్పాటు చేయడానికి కొన్ని పరిస్థితులు ఉండాలి. ముఖ్యంగా జనసమ్మర్దం తక్కువ ఉండాలి. నీరు కావాలి. రాయలసీమలో మైసూరారెడ్డి గారికి నీరు యివ్వడం అంటే కష్టము అవుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, 1983 నుంచి అసెంబ్లీలో దీని మీద చర్చ నడుస్తున్నదని, దీని మీద రిజల్యూషను పాసు చేసినారని అంటున్నారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లో గ్యాసు దొరకనప్పుడు అనుకున్నది, గ్యాసు దొరికిన తరువాత — విశాఖపట్టణం, కాకినాడ, మణుగూరు, ముద్దనూరు మొదలైన స్టేషన్సులో టోటల్ ప్రొడక్షను ఎంత ఉన్నది, కెపాసిటీ ఎంత ఉన్నదీ, రాబోయే 30, 40 సంవత్సరాలలో ఎంత ప్రొడక్షను అవుతుంది? యివన్నీ గమనములోనికి తీసుకుంటే ఆ తరువాత దేశములో ఆటమిక్ అవసరం ఉంటుందా? ఎక్కడో రష్యాలో చెర్నోబిల్‌లో ప్రమాదం జరిగింది. జననష్టము జరిగింది. ఈనాడు ఫ్రాన్సు కూడా వెనుకకు పోతున్నది.

They are also going back from atomic power.

ఈ రోజు లభ్యమవుతున్న గ్యాసు ఎవైలబిలిటీ బట్టి, దానిని పురస్కరించుకుని దీని గురించి ఆలోచన చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- యిప్పుడు మొత్తం లభ్యమవుతున్న గ్యాస్ వివరాలు సిద్ధంగా నా దగ్గర లేవు. గ్యాసు గురించి సెంట్రల్ గవర్నమెంటులో పర్స్యూ చేయగా చేయగా 1.5 యం.సి.యం.డి. గ్యాస్ బేస్డ్ థర్మల్ స్టేషన్సు యిచ్చినారు. జనరేషను చాలదు. గేస్, థర్మల్ కన్‌ఫర్మ్ చేసుకుని యిచ్చినారు. బోత్ కన్‌వెన్షనల్, నాన్ కన్‌వెన్షనల్ ఏర్పాటు అయిన తరువాత — ఆటమిక్ పవరు జనరేషను మస్ట్ అవుతుంది. ఫ్రాన్సు గురించి అన్నారు.

In France 70% of the Power requirement is from atomic energy.

ఇంఫ్రాస్ట్ టెక్నాలజీ అండ్ డిజైను గల అనేక దేశాలు ఉన్నాయి. నిర్లక్ష్యము చేయకుండా ప్రమాద రహితంగా - ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చేసే పద్ధతి ఉంటుంది.

## ALLOTMENT OF TODDY SHOPS THROUGH T.C.Ss. AND T.F.Ts.

3-

*1602-Q–Sarvasri N. Raghava Reddy, P. Ramaiah (Nidumulu), B. Venkateswara Rao K. Ramulu (Ibrahimpatnam), P. Ashoka Gajapathi Raju (Vizianagaram) and Smt. G. Aruna (Chandragiri) :- Will the CHIEF MINISTER be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to allot toddy shops to the local toddy tappers through T.C.Ss. and T.F.Ts. in the towns, industrial areas and cities where there are trees irrespective of their grades and to do away with auction system; and

(బి) whether there is any proposal to provide loan facilities through commercial banks to every toddy tappers basing on their licences?

(MINISTER FOR BACKWARD CLASSES WELFARE (Sri D. SRINIVAS))

(ఎ) As per Excise Policy for 1989-90 Licences are issued to T.C.Ss. only in villages, Towns, Grade-III and Grade-II Municipalities. T.F.Ts. Scheme is allowed only in villages and Grade-III Municipalities. However, shops under TCS/TFT Scheme which were existing in 1987-88 are permitted to continue in 1989-90 in 8 kms., belt area and in the Industrial areas. The shops in Industrial areas which were auctioned for the year 1988-89 due to change in policy, were given licence in 1989-90 under TCS/TFT Scheme if they pay stipulated increase in policy over the aucction rentals of 1988-89.

(b) Commercial Banks are not under the control of State Government and they may provide loans according to their norms. However, on the request of the Commissioner of Excise, the Managing Director of A.P. State Co-operative Bank advised all the Branch Managers to extend financial support to the tappers.

శ్రీ. జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- సెక్రటరి టు లెజిస్లేచరు పేరుతో మాకు ఒక బులిటెన్ సప్లయి చేశారు. అసలు ఏక్స్సైజ్‌గా ఉన్నటువంటి మినిష్టరు శ్రీ పి. జగన్‌మోహన్‌రావుకు బదులుగా – ఆయనకున్నటువంటి రెవిన్యూ తీసుకుని పోయి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి గారికి రెవిన్యూ ఇంకల్డ్ చేశారు. కమర్షియల్ టాక్సెస్ తీసుకుని పోయి పంచాయతీరాజ్ మినిష్టరు గారికి

అప్పగించారు. ఆయనకు సంబంధము లేనివి ఎకామడేషను, స్పెషల్ ఎంప్లాయిమెంటు, ప్లానింగు ఆయనకు యిచ్చారు— అయితే శ్రీ పి. జగన్‌మోహన్‌రావు గారిని ముఖ్యమంత్రి గారికి ఎటాచ్ చేసి ఊరికే కూర్చోబెట్టినట్లా?

(interruption)

**Mr. Dy. Speaker:-** Let the Minister complete.

**Sri G. Muddukrishnama Naidu:-** Sir, the Question stands in the name of Chief Minister, then how is it Mr. Srinivas is replying?

**Mr. Dy. Speaker:-** That is under the allocation of business.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- మంత్రిగారు 1989-90 గురించి చెబుతున్నారు. మేము అడిగిన ప్రశ్న యీ సంవత్సరానికి సంబంధించి. 1990-91 సంవత్సరానికి మీరు ఏమి చేయబోతున్నారో చెప్పమని అడిగాం. 1990-91 సంవత్సరం పాలసీ మంత్రిగారికి తెలిసినట్లు లేదు. 1989-90 గురించి జవాబు చెబితే ఎట్లాగండి? మేము అడిగిన దానికి సమాధానం లేకుండా మంత్రిగారు ఏదో చెబితే ఎట్లాగండి? వారు చెప్పినటువంటి సమాధానంలో ఫస్ట్, సెకండ్, స్పెషల్ గ్రేడు ఏరియాలలో చెట్లకు సంబంధించి గీత కార్మికులకు టి.సి.యస్., టి.యఫ్.టి.ల ద్వార కేటాయింపు చేయడానికి ఎందుకు అభ్యంతరం ఉంది? ఎందుకు వెనుకకు పోతున్నారు? రెండవ విషయం 8 కిలోమీటర్లు ఎందుకు పెంచినారు? ఉపాధి కల్పిస్తామని చెప్పి ఉపాధి పేరుతో వారి నెత్తిన మన్ను ఎందుకు పోస్తున్నారు. బ్యాంకులు అప్పులు యివ్వాలంటే – స్టేట్ గవర్నమెంటు అప్పులు యివ్వలేదు, అప్పులు యివ్వాలంటే – సెంట్రల్ గవర్నమెంటును అడగండి అని అంటున్నారు. కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా వారికి రాష్ట్ర ప్రభుత్వము అప్పులు యిప్పించే విషయంలో సహకరిస్తుందా లేదా, యీ సంవత్సరం పాలసీ ఏమిటి అనే విషయాలు మంత్రిగారు దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మ. శ్రీ డి. శ్రీనివాస్:- రాఘవరెడ్డి గారు అడిగిన విధంగా టాడీ
12.00 షాప్స్ గ్రేడ్-2, గ్రేడ్-3 మునిసిపాలిటీలలో, ఇండస్ట్రియల్ ఏరియాలలో టి.సి.ఎస్., టి.ఎఫ్.టి.ఎస్. లకు ఇవ్వబడతాయి. ఇటువంటి...

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:- గ్రేడ్సుతో నిమిత్తం లేకుండా టాడీ టాపర్స్‌కు ఇస్తారా లేదా?

(ఇంటరప్షన్స్)

**Sri Ch. Vidyasagar Rao:-** It is also a policy matter Sir,

**Sri D. Srinivas:-** Sir, as identified by the 1990 and as per the Excise

Policy for 1988-89, licences are issued TCS only in villages and towns...

ఇంటరప్షన్స్

Grade-III and Grade II Municipalities. The shops in Industrial areas which were auctioned for the year 1988-89 due to change in policy, were given licences in 1989-90 under TCS/TFT Scheme if they pay stipulated increase in policy over the auction rentals of 1988-89.

**శ్రీ ఎస్. రామవరెడ్డి:-** మంత్రిగారికి తెలుగు రాదా?

**శ్రీ డి. శ్రీనివాస్:-** రామవరెడ్డి గారు అడిగినట్లుగా ఈ సంవత్సరం పాలసీలో టాడీ టాపర్స్‌కు కొన్ని కన్సెషన్స్ ఇచ్చాము.

In the interest of toddy tappers and according to the policy non-tappers can be admitted upto 40% of the Members of DCM....

ఇదివరకు 5 శాతం మ్రంచే. ఇపుడు 40 శాతం ఎన్‌హాన్స్ చేయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

**శ్రీ పి. ఇంద్రారెడ్డి (చెవెళ్ల):-** గీత కార్మికుల పొట్టగొడుతున్నారు.

**Sri D. Srinivas:-** That is the policy of the Government ..

అంతేకాకుండా టి.సి.ఎస్. కో 25 కి.మీ. నుండి 40 కి.మీ. కు ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. టాడీ టాపర్స్‌కు మాగ్జిమమ్ బెనిఫిట్ వస్తుందనే విశ్వాసముంది.

**Sri Ch. Vidyasagar Rao :-** What is the Policy?

**శ్రీ ఎన్.టి. రామారావు:-** వారు మాట్లాడేది మాకు అర్థం కాలే... మీకైనా అర్థమయిందా?

**శ్రీ డి. శ్రీనివాస్:-** నేను చాలా సింపుల్ ఇంగ్లీషులో చదివాను. రామారా... గారికి అర్థం కావడంలేదనేది చాలా అన్యాయం.

**Sri Ch. Vidyasagar Rao:-** What is the Policy of the Government for 1990-91?

(ఇంటరప్షన్స్)

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:-** టాడీ టాపర్స్‌ను డిప్రయివ్ చేయకూడదని .....

**శ్రీ ఎస్. రాఘవరెడ్డి:-** నేను అడిగిన దానికి సమాధానము రావాలి కదా? ఇదేమి న్యాయము?

**Sri P. Ashokgajapathi Raju:-** Sir, we cannot understand what the

Minister said in English.

**Sri D. Srinivas:-** Widows of tappers who died while engaged in tapping...

(interruptions)

**Mr. Deputy Speaker:-** Please wait.

**Sri Ch. Vidyasagar Rao:-** What is your policy?... What is the Government Policy?

**Sri P. Ashokgajapathi Raju:-** Sir, I think I also understand simple, English... I am no Professor of English, but what the Hon'ble Minister has said, it has gone beyond our understanding. It is substandard English.

**Sri D. Srinivas:-** We are not more particular about the standard of English. You need understood what the Minister has said.

**Sri D. Srinivas:-** It is unfortunate and probably you are far away from the subject.

**Mr. Deputy Speaker:-** What is your question? Please put it.

**Sri P. Ashokgajapathi Raju:-** We have put the question but the Minister has not answered. Please direct him to answer, so that we can understand now.

**Sri P. Ashokgajapathi Raju :-** Please tell us if you have understood Sir. You please direct him to repeat it Sir. Please direct the Minister to answer the qeustion.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- తమరే చెప్పండి ఏమి ఆన్సర్ ఇచ్చారో?

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, మనము బి.ఏ.సి. లో క్వశ్చన్ అవర్ వన్ అవర్ అని అనుకొన్నాము. ఆ తరువాత వన్ అవర్ అయింది. లాంగ్వేజి ప్రాబ్లెం అన్నారు. రేపు ఇంగ్లీషులో, తెలుగులో రెండు భాషలలో ఆన్సర్ టేబుల్ మీద పెడతాము. No more discussion Sir. You are all Hon'ble Members. There is B.A.C., and please kindly co-operate with the House.

శ్రీ డి. వెంకటేశ్వరరావు:- ఈ క్వశ్చన్ పాలసీకి సంబంధించింది కాబట్టి సరియైన ఆన్సర్ రాలేదు. దయచేసి మా ప్రశ్నను అర్థము చేసుకొని ఈ ప్రశ్నను వాయిదా వేయండి. పాలసీకి సంబంధించిన ప్రశ్న కాబట్టి వాయిదా వేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావు గారితో నేను ఏకీభవిస్తున్నాను.

దీనికి డిటెయిల్డ్ రిప్లయి రావలెను. అందువల్ల ఈ ప్రశ్నను వాయిదా వేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ సెషన్ లోపలనే సమాధానము రావలెను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బి.ఎ.సి. లో అనుకొన్న ప్రకారం క్వశ్చన్ అవర్ వన్ అవర్‌లో పూర్తి కావలెను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ సమావేశాల లోపలనే ఆన్సర్ వచ్చేట్లు చూడాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సంబంధించిన మెంబర్లకు రిటెన్ రిప్లయిస్ వస్తాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అక్కడ ఆక్షన్స్ జరుగుతున్నాయి. రేపే పెట్టండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నెక్స్ట్ వీక్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మండే పెట్టించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎస్.

(సభా కార్యక్రమము)

**Mr. Deputy Speaker**:- I am to announce to the House that the following.....

**(interruptions)**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు క్వశ్చన్స్ ఆన్సర్ చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మనము బి.ఏ.సి.లో ఒక నిర్ణయానికి వచ్చాము. ఒక సప్లిమెంటరీ అనే నిర్ణయం చేశాము. We have decided.

**Sri Ch. Vidyasagar Rao**:- It may kindly be postponed tomorrow Sir.

**Mr. Dy. Speaker**:- Tomorrow it may not be possible. Next week... Allright, for Monday.

మ. 12.10 **Mr. Dy. Speaker**:- We have decided to send written replies to all other Questions. Just like in Parliament, we have decided to send written replies for all the remaining questions. That is the decision of the B.A.C. Please follow the decision. I am helpless in that regard and we have made that decision in the Business Advisory Committee. We have to follow and implement it. పార్లమెంటు మోడల్

చేద్దామని మనం తీసుకున్న నిర్ణయం.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అది నిర్ణయం కాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మిగతా క్వశ్చన్సు అన్నిటికి మీకు రిప్లయిను సప్లయి చేయబడతాయి. I am to announce.....

## ప్రకటన - అధ్యక్షుల పేర్లు

Mr. Deputy Speaker:- I am to announce to the House that the following Members will be on the panel of the Chairmen for the Third Session.

1. Shri P. Sambasiva Raju.
2. Shri R. Rajagopal Reddy.
3. Smt. M. Lakshmi Devi.
4. Smt. K. Prathibha Bharathi.
5. Shri P. Ramaiah.
6. Dr. R. Ravindranath Reddy.

These are the names for the panel of Chairman of the Third Session.

## సభా కార్యక్రమములు

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు ఒక్కొక్క సప్లిమెంటరీకి ఛాన్సు ఇవ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఒక గంట ముందు మనం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఒక డిసిషన్ తీసుకున్నాము. మీరు నాగేశ్వరరావుగారిని, రఘుమారెడ్డిగారిని వారందరిని అడగండి. మేము ఒక డిసిషన్ తీసుకున్నాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మేము దానికి ఒప్పుకోలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయం అమలు జరుపుదాము.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. బాపిరాజు:- గౌరవ సభ్యులు ఇక్కడ ఉన్నారు. నాగేశ్వరరావుగారు వెంకటేశ్వరరావుగారు, రఘుమారెడ్డిగారు వీరంతా అక్కడ ఉన్నారు. పార్లమెంటులో కూడ ఒక గంట క్వశ్చన్ అవర్ అవగానే ఆన్సర్సు టేబిల్

మీద పెట్టడం జరుగుతుంది. అవసరమైతే మళ్లీ తరువాత మాట్లాడుకుందాము. ప్రస్తుతానికి ప్రొసీడ్ అవుదాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఈ నిర్ణయం కొందరికి నచ్చకపోతే మళ్లీ బి.ఏ.సి.లో కూర్చుని చర్చించాలి తప్ప అప్పటివరకు ఈ నిర్ణయం అమలు జరగాలి. ఇది కమిటీలో తీసుకున్న నిర్ణయం. బి.ఏ.సి. లో అందరు ఏకగ్రీవంగా అంగీక రించిన నిర్ణయం. కొందరికి ఇష్టము లేకపోతే మళ్లీ బి.ఏ.సి. కూర్చున్నప్పుడు మార్చుకోవచ్చు. మళ్లీ బి.ఏ.సి. కూర్చునే దాకా ఇదే ఫాలో అవాలి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- మీ ఉద్దేశం కావచ్చు. మీరు అనుకుంటే చాలా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మిగతా బిజినెస్ తీసుకుందాము. ఇది బి.ఏ.సి. నిర్ణయం అండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అది కుదరదు. మీరు గత ఐదు సంవత్సరాల రికార్డు చూడండి. ఒక్కొక్క సప్లిమెంటరీ ఇవ్వాలి.

(ఇంటరప్షను)

**Mr. Deputy Speaker :-** I cannot deviate from the decisions of the B.A.C. I request all the members to resume their seats. It is the decision taken in the B.A.C. meeting just now. I have to follow it.బి.ఏ.సి. దానిని మార్చి మళ్లీ వేరే నిర్ణయం చేస్తే తప్ప అంతవరకు నేను దానినే ఫాలో కావాలి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- నాకు ఒకసారి మైకు ఇప్పించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- చెప్పండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- పది నిమిషాలు అరిస్తే తప్ప మీరు మైకు ఇవ్వడంలేదు. వాగొంతు సరిగా లేదు. నేను దీనికి చాల తీవ్రంగా అభ్యంతరం తెల్పుకుంటున్నాను. నేనూ బి.ఏ.సి. లో ఉన్నాను. ఇది నా ముందుకు రాలేదు. నేను ఒప్పుకోలేదు. గత ఐదు సంవత్సరాల ప్రొసీడింగ్సు వెరిఫై చేయండి. ఇది వరకు కూడ ఒక్కొక్క సప్లిమెంటరీ ఇచ్చారు. ఇప్పుడు మేము దీనికి ఒప్పుకోలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పుడే నిర్ణయం తీసుకున్నారు కదాండి బి.ఏ.సి.లో నాగేశ్వరరావుగారూ మీరు ఉన్నారు. నర్సిరెడ్డిగారు ఉన్నారు. విద్యాసాగరరావు గారు ఉన్నారు. అందరూ ఉన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- ఒక్కొక్క సప్లిమెంటరీ ఇవ్వవద్దని మనం అనలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆన్సర్లు తెప్పించి తప్పకుండా పంపిస్తారు.

శ్రీ కె. బాపిరాజు:- క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత అంటే ఒక గంట అయిపోయిన తరువాత ఆన్సర్లు టేబిల్ మీద పెడతాము అని మనం నిర్ణయం చేశాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- క్వశ్చన్ అవరుని స్ట్రిక్టుగా అమలు చేయాలి అని అంగీకరించిన మాట వాస్తవమే. అదే సందర్భంలో ప్రొసిజర్ రాంగ్‌గా చాల జరిగింది. గతంలో మనకు ఆనవాయితీ ఉంది. ఒక్కొక్క సప్లిమెంటరీ ఇవ్వడం ఉంది. మొదట ప్రశ్నకే ఈ రోజు 45 నిమిషాలు పోయింది. ఒక్కొక్క సప్లిమెంటరీ ఇవ్వండి. సభ్యుల హక్కులకు అంతరాయం చేసినట్టు కాకుండా కొనసాగిద్దాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మనం బి.ఏ.సి.లో ఒప్పుకున్నాము. ఇంకా చాల క్వశ్చన్సు ఉన్నాయి.

శ్రీ కె. బాపిరాజు:- దయచేసి ఇందాకా అట్లా మనం ఒప్పుకున్నామో లేదో నాగేశ్వరరావుగారు చెప్పాలి. ఒప్పుకున్నామో లేదో చెప్పండి. ఐదుగురు కూర్చుని ఒప్పుకున్న మాటకు కూడ విలువ లేకపోతే ఎట్లా? అది హండ్రెడ్ పెర్సెంటు ఫ్యాక్టు. ఐ స్టాండ్ ఆన్ ఇట్.

మ. 12.20 శ్రీ ఎమ్. ఓంకార్:-మాకు కూడా అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:- ఇది చాలా స్వల్ప విషయం. దీనికోసం వివాదం అక్కరలేదు. మన సాంప్రదాయాన్ని దయచేసి గౌరవిస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సాంప్రదాయమే. బి.ఏ.సి.లో డిసిషన్ తీసుకోవడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-మీరు నాగేశ్వరరావు గారిని అడిగారు, వారు చెప్పారు ఈ చర్చ రాలేదని...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాకపోవడం ఏమిటి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు అభిప్రాయం తీసుకున్నారు. వారు క్వశ్చన్స్ కంటిన్యూ చేద్దాము అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బి.ఏ.సి.లో తీసుకున్న డెసిషను మన్నించండి. వారు ఫ్లోర్ లీడర్‌గా సలహా చెప్పారు. నిర్ణయం మాత్రం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్:- నేను చెప్పేది వినండి. ఇదివరకు కూడా క్వశ్చన్ అవర్ గంటలో పూర్తి చేయాలని, అది అందరికీ అంగీకారమే. గంట అయిన తరువాత మిగిలిన క్వశ్చన్స్‌కు మినిష్టర్స్ అన్సర్ చేయడం ఒక మెంబర్ ఒక సప్లిమెంటరీ అనే నిషేధం మాత్రం పెట్టినది. గంటలో పూర్తి చేయాలంటే మిగిలిన క్వశ్చన్స్‌కు ఆన్సర్స్ చదవకూడదని, ఒక్క సప్లిమెంటరీ రద్దు అయిపోయిందని కాదు. దయచేసి దానిని అట్లా వ్యాఖ్యానించకండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను అర్థం చేసుకున్నది ఒక గంటలో సరిపెట్టాలని that is what I understood.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రాఘువరెడ్డి:- ఆ ఉన్న సాంప్రదాయాన్ని మార్చుతామని ఈవేళ చర్చ జరిగిందా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- బి.ఏ.సి. లో ఓమ్‌కార్‌గారు ఉన్నారు. నర్సిరెడ్డిగారు ఉన్నారు....

శ్రీ కె. బాపిరాజు:- రిప్లయిస్ అయ్యాక మిగిలినవి క్లోజ్ చేసి టేబుల్ మీద పెడతారని.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లోగడ సాంప్రదాయానికి భిన్నముగా ఉందని ఏజిటేడ్‌గా ఉన్నారు చాలా మంది సభ్యులు.

**Sri K. Bapi Raju:-** In the B.A.C. it has been decided that the question hour is for one hour and answers for the questions not replied will be laid on the floor of the House.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఇదెప్పుడైనా ఉందా?

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- రఘుమారెడ్డిగారు గతములో పార్లమెంట్ మెంబర్. పార్లమెంట్‌లో కూడా క్వశ్చన్ అవర్ అయ్యాక...

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- మనము నిర్ణయం చేసినది సాధ్యమైనంత వరకు

క్వశ్చన్స్ గంటలోపల పూర్తి చేయాలని దానికి వారు 'floor of the House' అంటే ఇది నాకు అర్థం కాలేదు. వాళ్ళు ఫోర్ ఆఫ్ ది హౌస్ అన్నారు. అది నాకు అర్థం కాలేదు. ఒక గంటవరకు క్వశ్చన్స్ అయ్యాక ఒక్కొక్క సప్లిమెంట రీతో ఆన్సర్ చేయడమనే దానిని కంటిన్యూ చేయడానికి ఒప్పుకున్నాము. ఆ సాంప్రదాయాన్ని మారుస్తారన్న అభిప్రాయం మాకు లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వన్ అవర్ పోయింది టైమ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అక్కడ నిర్ణయం చేయడం, ఇక్కడ కాదనడం. ఈ వేళ్టికి ఒకో క్వశ్చన్ చొప్పున ఎలా చేస్తున్నాను. మళ్లా బి.ఎ.సి.లో ఆలోచించాలి. సభ్యులు ఏజిటెడ్‌గా ఉన్నారు. కాబట్టి నిర్ణయానికి డీవియేట్ అవుతున్నాను. క్వశ్చన్ నెం. 1264.

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్):- అధ్యక్షా, మొదటి రోజు కూర్చుం టున్నాము. ఒక గంటలోపల ఇది పూర్తయిన తరువాత ఇంకా కండోలన్స్ మోషన్స్, ఇంకా బిల్స్ ఉన్నాయి. 1.30 కి అయిపోవాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఉన్న ఆనవాయితీ గురించి మళ్లా బి.ఎ.సి. లో చర్చిద్దాము అనుకుంటున్నాము. Now, I request the Minister for Agriculture to reply.

(Sri D.K. Samarasimha Reddy rose to reply.)

**Sri Ch. Vidyasagar Rao:-** Revenue Minister has to answer.

శ్రీ కె. విద్యాధరరావు:- రెవెన్యూ మినిష్టర్ ఇక్కడ ఉన్నారు.

**Mr. Deputy Speaker:-** Any Minister can delegate his right and power to answer to other Minister.

కొందరు తెలుగు దేశం పార్టీ సభ్యులు 'నో, నో' అని అరిచారు

శ్రీ మాధవరెడ్డి (భువనగిరి):- షేమ్, షేమ్.

**Mr. Deputy Speaker:-** There is no prohibition for this.

**Sri D.K. Samarasimha Reddy:-** May I say on this. Let me have a say on this, Sir.

**Sri K. Vidyadhara Rao:-** Hon. Chief Minister has delegated his powers, but we have a Minister of State incharge of Revenue. He is very much in the House. If the Chief Minister is not in position to answer the question, the Minister of State has to answer. How can a third Minister

aanswer?

**Mr. Deputy Speaker:-** He has a right. He also can delegate.

**Sri K. Vidyadhara Rao:-** That portfolio is with the Chief Minister. Another Minister cannot answer. The Minister of State is here.ఆయన బేక్‌వర్డ్ క్లాస్‌కి చెందిన వారని చెప్పి వీలులేదా?

12.30 మ. The Minister for Revenue is in the House. If the Chief Minister is not in a position to answer, how can another man answer?

**Mr. Deputy Speaker:-** Your rights are not affected. There is no illegality or irregularity.

**Sri K. Vidyadhara Rao:-** Sir, ఆయనకు అర్హతలేదని చెప్పి ఆయన పోర్ట్‌ఫోలియోను మార్చివేశారు, ఆయన పనికి రారని తీసి వేశారు. Mr. Samarasimha Reddy has been stripped off his portfolio of Revenue.

(Sarvasri N. Chandrababu Naidu, M. Raghuma Reddy and B. Gopala krishna Reddy were on their legs.)

*మిస్టర్ డిప్యూటీ స్పీకర్:-* ఇంతమంది లేచి అట్లా మాట్లాడుతుంటే ఎట్లా? పవర్స్ డెలిగేట్ చేయడానికి ప్రొహిబిషన్ లేదు. అబ్జక్షన్ లేదు. Any Minister can delegate his power to answer to another Minister. I want you to show any authority.

**Sri K. Vidyadhara Rao:-** It is a mockery.

*మిస్టర్ డిప్యూటీ స్పీకర్:-* అది ప్రొహిబిట్ చేసే అధారిటీగాని, రూల్‌గాని కన్వెంక్షన్‌గానీ ఉంటే చూపించండి.

(అంతరాయము)

*శ్రీ కె. విద్యాధరరావు:-* ఆయననుంచి ఆ పోర్టిఫోలియోను తీసివేసి ఇంకొక మంత్రికి ఇచ్చిన తరువాత ఆ మంత్రిని కాదని మీరు సమాధానం చెప్పడం శోచనీయం.

**Sri D.K. Samarasimha Reddy:-** I am not going into the answer. Because my friend has raaised a point, let me.....

(Interruptions)

**Mr. Deputy Speaker:-** Time is being unnecessarily wasted.

**Sri D.K. Samarasimha Reddy:-** Before raising an objection my

friends may look into the allocation of portfolios ordered by his Excellency the Governor under the Constitution of India.

శ్రీ కె. విద్యాధరరావు :- మిమ్మల్ని పీకిపారేశారు.

(Interruptions)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నేను ఎలాచేసినా మంత్రిగారు ప్రొసీడ్ కాకుండా మీరు ఇట్లా చేస్తే ఎట్లా? Let him complete.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి పోర్టుఫోలియోను తీసివేయడం జరిగింది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఇదివరకు సమరసింహారెడ్డిగారికి పోర్ట్‌ఫోలియో పర్మినెంట్ ఎలాట్‌మెంట్ ఉండింది.

శ్రీ యం. ఓంకార్:- నాకు వున్న సందేశాన్ని విన్నవించుకొంటున్నాను. మీరు మాకు ఇచ్చిన బులిటిన్‌లో ఫలానా ఫలానా పోర్టుఫోలియోలకు సంబంధించిన ప్రశ్నలకు ఫలానా మంత్రులకు పవర్స్ డెలిగేట్ చేశారన్నారు. కాని రెవెన్యూ, ఎక్సయిజ్ మినిస్టరు గారు తమయొక్క పవర్‌ను ఇతరులకు డెలిగేట్ చేస్తున్నట్లుగా ఇందులో లేదు. ఇది నెంబర్ వన్ ప్రశ్న.

(అంతరాయము)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- లెట్ మి ఆన్సర్. It is the prerogative of the Chief Minister to allocate the portfolios according to his choice. Nobody can question it.

శ్రీ యం. ఓంకార్:- కమర్షియల్ టాక్సెస్ ఫలానా వారికి అని చెప్పారు. ఆయన ఇక్కడే వున్నారు. అలాంటప్పుడు ఆయనను కాదనడం అంటే ఆయనను అగౌరవపరచడంకాదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఐ విల్ క్లారిఫై. I am not answering the question. I will clarify their doubt.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- విద్యాసాగరురావుగారూ, చెప్పండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు మా పార్టీ తరపున మీకు ధన్యవాదాలు. ఈ ప్రశ్న ట్విన్ సిటీస్‌లో వున్న 6 వేల ఎకరాలకు సంబంధించినటువంటిది. డి.కె. సమరసింహారెడ్డిగారు సమాధానం చెప్పడానికి ఇది ఎగ్రికల్చర్ చేస్తున్న భూమో, హార్టికల్చర్‌కు సంబంధించిందో కాదు. అందువల్ల ముఖ్యమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. వారు ఇర్రెస్పాన్సిబల్‌గా చెపితే సాటిస్‌ఫ్యాక్టరీగా వుంటుందా? You must satisfy the House. The concerned Minister should know about

it. All the revenue officials are supposed to brief the concerned Minister. ఇది ఎగ్రికల్చర్ భూమో, హార్టికల్చర్ భూమో కాదు. ఇది ఆరు వేల ఎకరాల భూమికి సంబంధించింది. కాబట్టి సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పాలి. వారు సమాధానం చెప్పలేని పక్షంలో సమాధానం చెప్పవలసిందిగా ముఖ్యమంత్రిగారిని ఆదేశించండి.

**Mr. Deputy Speaker:-** If you are not satisfied with the answer, we will see.

**Sri D.K. Samarasimha Reddy:-** A fundamental question has been raised and I would like to answer it. The portfolio of Revenue, which deals with this question, is definitely with the Hon. Chief Minister. The Hon. Chief Minister is well within his rights to allocate it to any other Minister for the purpose of answering during the course of Assembly session. Nobody can deny it. That is exactly what has happened. That portfolio has not been given to anybody. The Hon. Minister has only been attached to the hon. Chief Minister. Let them see the constitutional provision.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఛీఫ్ మినిస్టరుగారిని చెప్పమనండి. ఆయనకు (శ్రీ సమరసింహారెడ్డిగారికి) అర్హతలేదు. This injustice to the Backward Classes will not be tolerated.

**Mr. Deputy Speaker:-** This is not the way.

**Sri D.K. Samarasimha Reddy:-** After hearing my reply to the question, if they want they can seek further clarification from the Hon. Chief Minister. Let them not forget the Constitutional provision.

శ్రీ కె. విద్యాధరరావు:- మిమ్ముల్ని పీకివేశారు.

ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీ అబ్జక్షన్‌లో ఫోర్స్‌లేదు, పాయింట్ లేదు.

**Sri K. Vidyadhara Rao:-** Government cannot take the House for a ride. This is motivated. The Minister is sitting in the House.

**Sri Ch. Vidyasagar Rao:-** They have not placed even before the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

**Mr. Deputy Speaker:-** There is no point in your agitation. Please resume your seat.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, ఈ చప్పట్ల మధ్య వారి ప్రశ్న పూర్తిగా అర్థంకాలేదు. సమరసింహారెడ్డిగారు ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తారని మీకు వ్రాసి, మీ అనుమతితోనే ఈ విధమైన ఏర్పాటు జరిగింది. ఇప్పుడు రెవెన్యూ సబ్జక్టు స్టేట్ మినిస్టరుకు కూడా వుంది. మన రాష్ట్రంలో స్టేట్ మినిస్టరుకు అనుభవం రాలేదు. కాబట్టి తొందరపడిచేస్తే ఇబ్బంది ఉంటుందని కేబినేట్ మినిష్టర్, స్టేట్ మినిస్టరుకు రెవెన్యూ సబ్జక్టు వుంచబడింది. తరువాత ఇందులో సబ్జక్ట్సు సపరేట్ చేసాము. అప్పుడు వారు సమాధానం ఇస్తారు. ప్రస్తుతం - as Chief Minister, I am incharge of Revenue portfolio. I have requested you and you have agreed with regard to Mr. Samarasimha Reddy. As far as Mr. Jaganmohan Rao is concerned, he will get the allotted subjects.

డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని సబ్జక్ట్సు వున్నాయో అట్లా డివైడ్ చేస్తున్నాము.

I have consulted him. He is also looking into it. In a day or two, he will.

శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
తదితర ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి మాట్లాడడం ప్రారంభించారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు డిసిగ్నేషన్ చూడండి, సమరసింహా రెడ్డిగారూ, మినిస్టర్ ఫర్ రెవెన్యూ అండ్ కమర్షియల్ టాక్సెస్.....

**Mr. Deputy Speaker:-** Mr. Jaganmohan Rao is not in independent charge.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి పోర్ట్‌ఫోలియో మార్చడం జరిగింది. వారిని డిమోట్ చేయడం జరిగింది. గవర్నరు ఇచ్చినదానిలో రెవెన్యూ అండ్ కమర్షియల్ టాక్సెస్ అని వుంది.

శ్రీ మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రెవెన్యూ, కమర్షియల్ టాక్సెస్‌కు సంబంధించి హీ ఈజ్ ఎటాచెడ్, నాట్ ఇండిపెండింట్ ఛార్జ్ అని చెప్పారు కదా.

మ. 12.40 శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మొదటే మనవి చేశాను. గవర్నరుగారు ఇష్యూ చేసిన ఆర్డరులో ఏ పద్ధతిలో ఉన్నదో అదే పద్ధతి ప్రకారం నడుస్తున్నది.

శ్రీ విద్యాధరరావు:- మైనస్ 'శాసన సభ' అని ఇస్తే మేము కూర్చునే వారము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- న్యాయదాయకం కాదు కదా? దయచేసి కూర్చోండని చెప్పుతున్నాను.

(ఇంటరప్షన్)

**Sri D.K. Samarasimha Reddy:-** The Hon'ble Chief Minister had made it abudantly clear that the subject of Revenue is also with him.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మా హక్కులు....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీ హక్కులు ఏవిధంగా భంగపరచబడ్డాయో చెప్పండి, ఏదైనా రూలు ఉంటే చెప్పండి? ఏమీ లేకుండా అలా సాధిస్తే ఎలాగండి?

**D.K. Samarasimha Reddy :-** What is his doubt still? I am not able to understand.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు కూడా స్టేట్ మినిస్టర్ ఫర్ రెవిన్యూ ఉన్నారు. సబ్జెక్ట్సు కేటాయిస్తామన్నారు. మినిష్టర్‌గారు రెడీగా లేకుంటే, రేపటికి వాయిదా వేయండి. రేపు మినిష్టరు గారు సమాధానం చెప్పవచ్చు. అంతేగాని, ఇవాళ, సమరసింహారెడ్డిగారు చెప్పడం యీ సభకు న్యాయంకాదు. He cannot take the House for a ride. If the concerned Minister is not ready for answering the question, you postpone the question for tomorrow. Let the concerned Minister answer later.

అంతేగాని సమరసింహారెడ్డిగారు సమాధానం చెప్పడం ఏమాత్రం న్యాయం కాదు; క్రమ బద్ధం కాదు.

If the Chief Minister says we have no objection.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సఫిషియెంట్‌గా సమాధానం వచ్చింది.

మినిస్టరుగారు రెడిగా ఉన్నారా లేదా, ఇన్‌కాంపిటెంటా అని కాదు....

Sri Jagan Mohan Rao is not in charge of the independent portfolio. He is attached to the Hon'ble Chief Minister. Therefore, the Hon'ble Chief Minister is entitiled to delegate to anybody.

**Sri K. Vidyadhara Rao:-** No. He cannot answer. He is not competent to answer.

మినిస్టరు ఫర్ స్టేట్ ఉన్నప్పుడు వేరే వారు చెప్పకూడదు. అలా జరగదు, జరగబోదు.

**Mr. Deputy Speaker:-** There is no objection anywhere. There is no prohibition. It is quite lawful.

**Sri K. Vidyadhara Rao:-** There is no such a precedent in the House.

**Sri K. Bapi Raju:-** I want a clarification from you, Sir, Since the Hon'ble Chief Minister answered I would like to request the Hon'ble Dy. Speaker to give ruling on the issue. Whatever ruling you give, we will abide by it. Please give ruling.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి (ఎమ్మిగనూరు):- మీరు రూలింగు ఇవ్వండి?

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంతకన్నా అవమానం లేదు.. నో...

**Sri K. Bapi Raju:-** Kindly give ruling. We will abide by your ruling.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కన్సరన్డ్ మినిస్టర్‌గారిని చెప్పమంటున్నాము. మా గొంతులు పాడైపోయాయి. దయచేసి మమ్మల్ని మన్నించండి. 6 వేల ఎకరాలకు సంబంధించిన విషయం. ఇది ప్రభుత్వానికి సంబంధించినది. అతి ప్రధానమైన విషయం. ముఖ్యమంత్రిగారే ఆన్సర్ ఇస్తే, ఎస్యూరెన్సు ఇస్తే సమాధానం ఇచ్చినట్లు ఉంటుంది. సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది. వారే చెప్పాలి. ప్రిపేర్ కాలేదని చెప్పారు. శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారికి డెలిగేట్ చేస్తే రిజల్టు ఏవిధంగా ఉంటుందో భయంగా ఉన్నది. దయచేసి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతేకమైన క్వశ్చన్ గురించి అడుగుతున్నారు. వారు రేజ్ చేసింది అది కాదు. అసలు డెలిగేట్ చేయడానికే వీలులేదంటున్నారు...

(ఇంటరప్షన్)

**Sri K. Bapi Raju:-** Sir, you please give your ruling.

**Sri Ch. Vidyasagara Rao:-** I am on my legs. It is none of his business to interrupt me.

శ్రీ కె. బాపిరాజు:- శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు ఆయన కాళ్లమీద ఉన్నారు. కాబట్టి నేను కూర్చున్నాను. భవిష్యత్తులో మరొకరు మాట్లాడేటప్పుడు తప్పనిసరిగా వారు కూడా ఇలాగే కూర్చుంటారని, నా ద్వారా మీరు నేర్చుకుంటారని నమ్మకం. ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మినిష్టరుగారు ఫుల్ డిటేల్స్ చెప్పలేరని, అపోజిషన్ యొక్క భావం. వారి యొక్క ఉద్దేశ్యాలను గ్రహించుకుని బెటర్ క్లారిఫికేషన్ వారికి ఇవ్వాలనే భావంతో పాత రెవిన్యూ మినిష్టరుగారికి డెలిగేట్‌చేయడం జరిగింది. బెటర్ ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వడానికి ఏమో అనుకుంటున్నాను.

I may be right or wrong. Whether you want better information or wrong information you decide for yourself.

**Sri K. Subba Reddy (Koila Kuntla):-** Sir, I am on a point of order.

**Mr. Deputy Speaker:-** I do not want to allow your point of order. However, I would like to hear you and then proceed further.

**Sri K. Subba Reddy:-** Now, the question before the House is whether the concerned Minister should answer or the Chief Minister can delegate to some other Minister and the delegated Minister can answer. This is the question before the House. Sub-rule (6) of Rule 51 under Chapter VII at page 29 goes like this: 'The Member who has given notice of the question shall be in his seat to read the question when called by the Speaker and the Minister concerned shall give a reply immediately'. So, this is the rule position. There is no confusion in this matter. We have to abide by the rules unless we change the rules. So, you please give your ruling. The concerned Minister shall give the answer.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఉభయ పక్షాల నుంచి యీ సమస్య మీద వారి అభిప్రాయాలు, సలహాలు ఇచ్చారు - చెప్పారు - విన్నాను. శ్రీ జగ్‌మోహన్‌రావు గారికి రెవిన్యూ పోర్టుఫోలియో ఉన్నప్పుడు ఆయన కాకుండా ఇంకా వేరే వారు ఆన్సర్ చేయడానికి ఆబ్జెక్షన్ పెడుతున్నారు. చీఫ్ మినిష్టరుగారు క్లారిఫై చేసింది ఏమిటంటే, ఆయన ఇండిపెండెంటు మినిష్టరుకాదు;
He is attached to him and he is not given indenpendent portfolio. The Chief Minister is in full charge of the portfolio. It is quite lawful for him to delegate the subject to anybody.

ఆయన ఫుల్ ఛార్జ్ పోర్టుఫోలియో ఉన్నప్పుడు, వీలు అయినప్పుడు చెప్పడం, వీలు కానప్పుడు డెలిగేట్ చేయడం గత అనేక సందర్భాలలో చేస్తునటువంటి ఆనవాయితి. హౌసులో ఉన్నప్పుడు కూడా డెలిగేట్ చేయడం ఉన్న ఆనవాయితి. ఇప్పుడు దీంట్లో కన్‌సరన్డ్ మినిష్టరు అంటే....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారు ఇలా ఆబ్‌స్ట్రక్టు చేస్తుంటే ప్రొసీడ్ కాలేము...
Let me refer to the rule quoted by Sri Subba Reddy. 'The Member who has given notice of the question shall be in his seat to read the question when called by the Speaker and the Minister concerned shall give a reply immediately'. The Minister to whom the responsibility of replying is entrusted lawfully is ready to reply. The responsibility of answering has been entrusted quite lawfully. The Hon'ble Chief Minister is competent to delegate to the concerned and I have given the consent. He is the concerned Minister to answer.

**Sri K. Vidyadhara Rao:-** Sir,

(Sarvasri K. Vidyadhara Rao, N. Chandrababu Naidu, M. Raguma Reddy, G. Muddukrishnama Naidu and other T.D.P. Hon'ble Members were on their legs.)

**Sri D.K. Samarasimha Reddy:-** Sir, after the ruling where is the question of discussion on that?

**Mr. Deputy Speaker:-** The Minister for Agriculture is quite competent to answer the question. I request him to give the answer.

**Sri K. Vidyadhara Rao :-** This is a very bad precedent in this House. He has taken the House for a ride. The Minister of State for Revenue is very much in the House. If the Chief Minister is not free, the concerned Minister can give the answer.

**Mr. Deputy Speaker:-** There must be some end for this Mr. Vidyadhara Rao, మీరు అనుకున్నది ఎన్‌ఫోర్సు చేయాలంటే ఎట్లా? మీ అభిప్రాయాలు తెలుసుకున్న తరువాతే, వివరంగా ఆలోచించి రూలింగు ఇచ్చాను. Let us proceed further.

**Sri K. Vidyadhara Rao:-** It is a very bad precedent. I request you to reconsider your ruling. When the Chief Minister is very much there in the House, instead of giving delegation to somebody, he, himself, can answer the question.

**Mr. Deputy Speaker:-** I request you to abide by the ruling and let us proceed further. We have already wasted sufficient time. Do not waste any further time.

**Sri K. Vidyadhara Rao:-** Sir, it is a bad precedent in this House.

మ.
12.50

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- ముఖ్యమంత్రిగారికి సమరసింహారెడ్డిగారి మీద నమ్మకం లేకనే, పోర్ట్‌ఫోలియో మార్చరు.

(ఇంటరప్షన్స్)

**Mr. Deputy Speaker:-** We are not concerned with that.

**Sri D.K. Samarasimha Reddy:-** May I answer now?

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- శాఖ నిర్వహించడానికి పనికి రారు కానీ అసెంబ్లీలో ఆన్సర్ ఇవ్వడానికి ఏ విధంగా పనికి వస్తారు?

**Mr. Deputy Speaker:-** The ruling is already given. Please resume your steats and allow the Minister to give the reply.

**Sri D.K. Samarasimha Reddy:-** Some of the remarks passed by the Hon'ble Members are quite uncharitable. Yet, I would leave it to their wisdom.

## ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

### షామీర్‌పేట మండలంలో భూ ఆక్రమణ

4-

*1264 – శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అల్వాల్ పురపాలక సంఘ పరిధిలోగల షామీర్‌పేట మండలంలోని 1000 ఎకరాలలో భూ ఆక్రమణ దారులు పక్కా ఇళ్ళను నిర్మించుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) రెండవ ప్రపంచ యుద్ధములో పాల్గొన్న మాజీ జవానుకు ఇళ్ళ స్థలాలకై దివంగత నిజాం మీరు ఉస్మాన్ అలిఖాన్ షామీర్‌పేట మండలములో 5,977.3 ఎకరాల భూమిని మంజూరు చేసినారా;

(ఇ) అయినచో సదరు 5,977.3 ఎకరాలలో భూ ఆక్రమణను నివారించడానికి తీసుకోదలచిన చర్య లేమి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వన్ సప్లిమెంటరీ ఓన్లీ.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :—ఇంత ప్రయత్నం చేసింది ఈ సమాధానం కోసం కాదు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా మా రెస్క్యూకి రావాలని మీ ద్వారా కోరుతున్నాను. చాలా స్పష్టంగా ప్రశ్న వేయడం జరిగింది. అల్వాల్ మునిసిపాలిటీ పరిధిలోని షామీర్‌పేట మండలంలో దాదాపుగా 7 గ్రామాలలో 5,975 ఎకరాలు అంటే సుమారుగా 6 వేల ఎకరాల భూమి ఉంది. ఇది అన్యాక్రాంతం అవుతుంది. కొంతమంది తమ కబ్జాలో పెట్టుకున్నారు. దాదాపుగా 1000 ఎకరాల భూమిలో హరిజనులు, ఇతర బడుగు వర్గాల వారు ఇళ్లు కట్టుకున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రశ్న వేశాము. ఒక సప్లిమెంటరీనే అంటే ఎట్లా? ఈ భూమి మొత్తం సర్వే నెంబర్లు 191, 192, 195, 196లలో ఉంది. దీనికి సంబంధించిన వివాదము గతంలో కూడా వచ్చింది. మంత్రిగారు తెలియదు అని లేవని సమాధానం చెబితే ఎట్లా? సమంజసం కాదు. కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ వారు కూడా ఈ 6 వేల ఎకరాల గురించి ధరోగా రిపోర్టు ఇచ్చిన మాట వాస్తవమా? రెండవ ప్రశ్న. ఈ 6 వేల ఎకరాలలో కొంతమంది బడా నాయకులు కబ్జాలో పెట్టుకున్నారు. వారిని ఎవిక్ట్ చేయడానికిగాను చర్య తీసుకుంటూ, 7 మందిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్

క్రింద ప్రొసీడ్ అవుతున్న విషయం వాస్తవం కాదా? ఇప్పుడు అడిగితే, ఇట్ఈజ్ ఆల్ రెడీ పెండింగ్ అంటున్నారు. మూడవ ప్రశ్న. జాయింట్ కలెక్టరు, తదితర పోలీసు అధికారులు ఆరు (6) వేల ఎకరాలలో అనాధరైజ్డ్‌గా ఆక్యుపేషన్ చేసుకున్నది తీసేసి, ప్రభుపరంగా 6 వేల ఎకరాల భూమి కోసం ప్రయత్నం చేస్తుంటే, అది కూడా విఫలం అవుతున్న మాట వాస్తవం కాదా? 6 వేల ఎకరాలలో గల హరిజనులు, ఇతర బడుగు వర్గాల వారి ఇళ్లను కూల్చకుండా పట్టాలిచ్చే ప్రయత్నం చేస్తారా? మిగితా సప్లిమెంటరీన్‌కి మంత్రిగారు సమాధానం ఇవ్వాలి. వేలాది ఎకరాలు కబ్జాలో ఉంది. నాయకులున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ క్రింద ఉంది. ఇది హార్టీకల్చర్ కాదు, అగ్రికల్చర్ కాదు. ఈ 6 వేల ఎకరాల భూమి ప్రభుత్వపరంగా చేయడానికి చర్య తీసుకోమని కోరుతున్నాను. ల్యాండ్ ట్రిబ్యునల్ ఎత్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలి. ముఖ్యమంత్రిగారు ఒప్పుకుని హవుస్ కమిటి చేస్తే బాగుంటుంది. 6 వేల ఎకరాలకు సంబంధించిన విషయం. ఆ లేదు ఆ అనడం కాదు. కనుక వెంటనే హవుస్ కమిటి చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

**Sri Ch. Hari Rama Jogaiah** :–Is it a single supplementary?

**Sri D.K. Samarasimha Reddy** :–I am glad that the hon'ble Member is quite concious of the fact that this is neither Agriculture nor Horticulture.

It is definitely a revenue subject. So far as the figure that has been given by the Hon'ble Member is concerned probably, he has briefed rightly with regard to the extent of laand i.e., 5,975 acres. There is no dispute about it. My answer to the question has been precise and direct to the question alone. Now, the supplementary is in a different way. Anyway, I shall answer. It is a fact that the matter has been taken up by the Commissioner for Land Revenue through an enquiry and I admit what the Hon'ble Member has said. After the Commissioner for land Revenue has completed the enquiry, notices were served on certain persons and they have gone to the Court. The matter is now pending in the High Court in the W.P. No. 2564/89. The High Court has already passed an interim order. Now, the matter is sub judice with the High Court. Therefore, it is not proper for me in the best interests to dissclose any further on this.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :–హైకోర్టులో ఉండవచ్చు. కానీ ముఖ్య మంత్రిగారు తలుచుకుంటే 6 వేల ఎకరాలు రక్షించదలచుకుంటే హవుస్ కమిటి వేసి చర్య తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వన్ సప్లిమెంటరీనే అన్నాను. . . . .

సి. హెచ్. విద్యాసాగర రావు :—లెట్ అజ్ సాల్వ్ ది ప్రాబ్లెం.

(ఇంటరప్షన్)

ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చి, హౌస్ కమిటి వేయాలి. హైకోర్టు అవసరం లేదు. ఈ భూమిని రక్షించాలి. ల్యాండ్ గ్రాబింగ్ క్రింద ఆల్‌రెడీ కేసెస్ పెండింగ్‌లో ఉన్నాయి. కానీ ఫలితం లేదు.

Because Samarasimha Reddy is an advocate he wants to go away with the answer that the matter is sub judice. Already, cases are pending. You have to evict the land grabbers.

**Sri D.K. Samarasimha Reddy** :-With regard to anybody trying anywhere to grab the Government lands, irrespective of political pary affiliation, we have already issued instructions to the concerned District Collectors and the Superintendents of Police to arrange for pickets and take stringent measures also to remove them from the encroachment. If any further suggestions are given by the Hon'ble Members, definitely, we will welcome them. We will try to prevent the land grabbers and to that extent we will agree with him.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :— హౌస్ కమిటి విషయం చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధర రావు :—బడుగు వర్గాల - వారున్నారు. వారినేం చేస్తారు?

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):— స్పీకర్‌గారు, హౌస్ కమిటిని వేయమని చెప్పండి. భూబకాసురుల బండారం బయట పెట్టమనండి.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—హౌస్ కమిటి విషయం చెప్పండి ప్రశ్నకు సమాధానంలో మంత్రిగారు ముందు లేదనే చెప్పారు. తరువాత అంగీకరించారు. కనుక హౌస్ కమిటికి అంగీరించమనండి.

(ఇంటరప్షన్స్)

దేర్ ఆర్ సర్టెన్ నార్మ్స్. స్పెసిఫిక్‌గా చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :—మొత్తం అల్వాల్ అంతా ఇట్లాగే ఉంది. కనుక హౌస్ కమిటి వేయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—లాస్ట్ సజెషన్ సర్, మై హంబుల్ సబ్‌మిషన్. . . .

బి.జె.పి. మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు హౌస్

కమిటి వేయాలని డిమాండ్ చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—క్వశ్చన్ నెం. 79, మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్.

## చిన్నతరహా సాగు నీటి చెరువులకు గండ్లు

5—

*79—శ్రీ కె. విద్యాధర రావు :—పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా :

(అ) 1989, జూలై మరియు ఆగస్టులలో సంభవించిన వరదల వలన అనేక చిన్న తరహా సాగు నీటి చెరువులకు గండ్లు పడినవా ;

(ఆ) అయినచో, కలిగిన నష్టపు అంచానా ఎంత ;

(ఇ) గండ్లు పడిన ఆ చెరువులను బాగు చేయుటకు ఎంత మొత్తం కేటాయించినారు ;

(ఈ) వాటి ప్రస్తుత పరిస్థితి ఏమి?

(డి) వాటి ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

*పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి) :—*

(అ) అవునండీ.

(ఆ) 1,47,350 ఎకరాల ఆయకట్టు గల 4962 చిన్నతరహా సాగునీటి చెరువులకు గండ్లుపడ్డాయి. ఆ గండ్లను పూడ్చడానికి నష్టాల అంచనా విలువ రూ. 1252.47 లక్షలు.

(ఇ) గండ్లుపడిన చెరువులకు పునరదరించడానికి రూ. 402.88 లక్షలను కేటాయించడమయింది.

(ఈ) (డి) గండ్లుపడిన 4962 చెరువులకుగాను, 3707 ; చెరువులను పునరద్ధరించడం జరిగింది. 1350 చెరువులను శాశ్వతంగాను, 3357 చెరువులకు రింగ్‌గట్లను ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి :—ఈ కబ్జాలో స్థానిక కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉంది. చాలా పెద్ద పెద్ద వారున్నారు. కనుక హౌస్ కమిటి వేయాలి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :—హౌస్ కమిటి వేయండి. బయటకు వస్తాయి. గవర్నమెంట్ ప్రిపేర్ అవుతుందా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఏమయినా సభను పీస్‌ఫుల్‌గా నడిపించుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :—మేము హౌస్ కమిటీ వేయమని రిక్వెస్టు చేస్తున్నాము.

(అంతరాయం)

**Mr. Deputy Speaker :**-It is in the Court.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :—తమరు దయచేసి అవకాశం ఇచ్చారు. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నందువల్ల – సమస్య యొక్క సీరియస్‌నెసును బట్టి హౌసు కమిటీ విషయం వారికి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి :—సమగ్ర విచారణ కావాలంటే హౌసు కమిటీ వేయవలసిన అవసరం ఉంది.

**Sri D.K. Samarasimha Reddy :**-In view of the matter pending in the High Court, there is no need for the House Committee.

శ్రీ కె. విద్యాధర రావు :—భూ ఆక్రమణదారులను తొలగించడానికి ప్రభుత్వం ఎంత ఆసక్తిగా ఉన్నదో దీనిని బట్టి తెలుస్తున్నది. విషయం ఇంత సీరియస్‌గా ఉంటే ముఖ్యమంత్రిగారు లేచి వెళ్లి పోవడం చాలా దురదృష్టకరం. సీరియస్ అయిన విషయం డిస్కషన్‌లోకి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వెళ్లిపోవడం దురదృష్టం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—వారు చెప్పారు కదా.

శ్రీ కె. విద్యాధర రావు :—వారికి సంబంధం లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— మీరు ఒక్క సప్లిమెంటరీ అడగమంటే 4 సప్లమెంటరీస్ వేసారు. ఇంకా రిప్లయి రాలేదూ అనడం, ఇంకా ప్రశ్నించడం అంటే ఒక ప్రొసీజర్ లేదా? ప్రభుత్వం దగ్గర రిప్లయి ఇస్తున్నారు.

శ్రీ కె. విద్యాధర రావు :— ముఖ్యమంత్రిగారు వెళ్లిపోవడం చాలా అన్యాయం.

సి. హెచ్. విద్యాసాగర రావు :—మీరు దయచేసి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మాకు రూలింగు పార్టీవారు దయతో భిక్ష పెట్టింది కాదు. మా ప్రథమిక హక్కును మేము సాధించుకోవాలి. మేము సాధించుకొంటాము. కాదంటే సభ్యునికి ఉన్న హక్కును మీరు భంగపరచినట్లు, అవమాన పరచినట్లు అవుతుంది. ఇది మా రైట్.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— ఉన్న బిజినెస్‌ను కండక్ట్ చేసుకోవలసిన బాధ్యత ఉంది. మీకు ఆన్సర్ వచ్చింది. సంబంధిత మంత్రిగారు సమాధానం ఇచ్చారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—మాకు జవాబు సంబంధిత మంత్రిగారితో

ఇప్పించినట్లయితే ఇంత సమయం వృధా అయ్యేది కాదు. పవర్స్ డెలిగేట్ కావడం మా తప్పు కాదు. దానికి మమ్ములను శిక్షించకండి సర్. ఇందులో స్పెసిఫిక్‌గా సెకండ్ వరల్డ్ వార్‌లో ఉన్న మాజీ సైనికులకు అందులో ఇచ్చారు. దానికి వారు సమాధానం చెప్పలేదు. స్పెసిఫిక్‌గా మాకు అస్యూరెన్సు ఇప్పించండి. ఇది కూడా బతకమ్మకుంట విషయం లాంటిదే. ఇందులో కూడా 1000 ఎకరాలలో ఉన్నారు. హరిజనులు, బడుగు వర్గాల వారు ఉన్నారు. వారిని రక్షించండి. దీనిలో బడా నాయకుల పేర్లు కూడా ఉన్నాయి. కానీ చదవడం లేదు. చదివితే మీకు సంబంధించిన పేర్లు కూడా ఉన్నాయి. చదవమంటే చదవడానికి సిద్ధంగా ఉన్నాను.

**Sri Ch. Vidyasagar Rao** :-I take it as a challenge. There are many people- some hundreds of acres have gone to the leaders. It is your bounden duty to see that you are announcing the House Committee to see that people think that you are not, in any way, concerned with the grabbing. మొదలు ల్యాండ్ గ్రాబర్స్ గురించి చెప్పడం జరగలేదు. మేము ఫిగర్స్ ఇస్తే మీరు ల్యాండ్ గ్రాబర్స్ గురించి చెబుతున్నారు. ఈ నాడు మేము చెబుతున్నాము. మీకు సంబంధించిన వాళ్లు ఉన్నారు. ఏదయినప్పటికి రాజకీయ పార్టీ కాబట్టి ఆ గౌరవంతో మేము ఆ పేర్లు చదవడం లేదు. దేర్ ఆర్ ఎక్స్ కాంగ్రెస్ మెన్ ప్రెజెంట్ ఉన్నవాళ్లు ఈ మధ్య చేరిన వాళ్లే. వాళ్ల పేర్లు బినామీ ట్రాన్సాక్షన్స్ ఉన్నాయి. Joint Collector, she is afraid of going to that place. పోలీసు పికెటింగ్ మీరు పెడతాము అన్నారు. 6 వేల ఎకరాలు గ్రాబింగ్ అవుతోంది. దయచేసి హౌసు కమిటి వేయండి. ఒకవేళ హౌసు కమిటి వేయకపోతే ఈ 6 వేల ఎకరాలు అన్యాక్రాంతం చేయడానికి, మీకు చెందిన మీ తాలూకు మనుషులకు అందరికీ కూడా 6 వేల ఎకరాలు అప్పచెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు భావించుకొంటాము.

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్* :—హౌసు కమిటి వేయడానికి వారు అంగీకరించలేదు.

*శ్రీ. విద్యాధర రావు* :—దయచేసి మంత్రిగారిని చెప్పమనండి.

**Sri D.K. Samarasimha Reddy** :-I am once again repeating. The case is pending in the High Court.

(MANY HON. MEMBERS FROM THE OPPOSITION BENCHES WERE ON THEIR LEGS)

*శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు* :—కాంగ్రెసు పార్టీవారు గ్రాబింగ్ చేసారు. 6 వేల ఎకరాలు ఉంది.

(అంతరాయం)

శ్రీ బి. బాల్ రెడ్డి :—పెద్ద నాయకులు ఉన్నారు దీనిలో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—చెంగారెడ్డిగారు ఇచ్చిన రిప్లయి మీద మీరేమయినా సప్లీమెంటరీస్ అడుగుతారా? ఫర్దర్‌గా టైం వేస్తే చేయకండి. మీరు ఎంత ఆర్గ్యూ చేసినా హౌసు కమిటి వేయడానికి గవర్నమెంట్ యాక్సెప్ట్ చేయడం లేదు వదిలేయండి.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు:—మైకు ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఈ ఒక్క ప్రశ్నకు సంబంధించి 6 సార్లు ఇచ్చాను. దయచేసి అక్కడితో వదిలేయండి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :— మీరు నిర్ణయం తీసుకోండి సర్.

(అంతరాయం)

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—వాళ్ల పుణ్యానికి మమ్ములను వదిలి పెడితే ఎట్లా సర్? మీరు నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— గవర్నమెంటు ఒప్పుకోవడం లేదు. వదిలేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు :—మీరు అందరికీ సంబంధించిన వ్యక్తి. ఏ ఒక్కరికీ సంబంధించిన వ్యక్తి కాదు. న్యాయం, ధర్మం నిర్వర్తించవలసిన బాధ్యత తమదే. ఏదయినా అనుమానం వచ్చినప్పుడు నిష్పాక్షికమయిన విచారణ జరిపించ డంలో ప్రజలలో విశ్వాసం పెరుగుతుంది కాబట్టి దయచేసి తమరిని ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :—ఈ నాడు ప్రభుత్వం పై ఎటువంటి అనుమా నాలకు తావు లేకుండా ఉండాలీ అంటే హౌస్ కమిటీ వేయాలి. ఈ నాడు మాజీ సైనికులకు ఇచ్చిన భూమి ఆక్రమించుకుంటున్నారన్న ఆరోపణ వచ్చింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హౌస్ కమిటీ వేసి న్యాయ విచారణ చేయడానికి తమరు నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం కూడా ముందుకురావాలి.

**Mr. Deputy Speaker** :-You have sufficiently highlighted.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—పరిష్కారం చేయమని మేము మిమ్ములను కోరుతున్నాము. మీ హ్యాండ్స్‌లో ఉందని మేము భావిస్తున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—నా హ్యాండ్స్‌లో లేదు.

శ్రీ కె. విద్యాధర రావు :—కోట్లాది రూపాయలకు సంబంధించినది. మాజీ సైనికులకు ఇచ్చిన భూమి. కాంగ్రెసు పార్టీ వారు ఉన్నారు. దానిని వెనకేసుకు రావడం దురదృష్టం. దయచేసి మంత్రిగారిని ఇప్పటికయినా న్యాయ విచారణకు

అంగీకరించి హౌస్ కమిటీని వేయమని కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— క్యాటగారికల్ ఆన్సర్ వచ్చింది.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :—కొన్ని కోట్ల రూపాయలకు సంబంధించి ఉంది. నాయకుల చేతులు మారుతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీ పాయింట్ ఆఫ్ వ్యూ మీరు చెప్పారు. వారి పాయింట్ ఆఫ్ వ్యూ వారు చెప్పారు. You need not elaborate it. If you are not convinced I can't help it.

శ్రీ బి. లాల్ రెడ్డి :—దయచేసి హౌస్ కమిటీని వేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదు. ముందు సభా కార్యక్రమాలు నడవనియ్యండి.

సి. హెచ్. విద్యాసాగర రావు :—కోర్టులో మాటర్ పెండింగ్‌లో వున్నది. సబ్ జుడీస్ అని సమరసింహారెడ్డిగారు అన్నారు. సబ్ జుడీస్ అనే ప్రెజుడీస్ మనకు వుండవలసిన అవసరం లేదు. తమరు కూడా లాయర్‌గారు కాబట్టి తమరికి తెలుసు. హైకోర్టులో పెండింగ్‌లో వుంటే వుండనీయండి. ఈ ఆరు వేల ఎకరాల భూమి విషయంలో వెంటనే చర్య తీసుకొని రేపు మనం స్పాట్‌కు వెళ్లి చూడకపోతే దానిని రక్షించే వారే లేరు. జాయింట్ కలెక్టర్ కూడా ఏమి చెయ్యలేరు. పోలీసు పికెటింగ్ పెడుతున్నామని సమరసింహారెడ్డిగారు అన్నారు. వారు కూడా ఏమీ చేయలేరు. మరి తమరు కూడా హెల్ప్‌లెస్ అయితే ఇక మా గతి ఏమిటి? తమరు హెల్ప్‌లెస్ అయితే హౌస్‌యొక్క విలువ ఏమిటి? మాకు న్యాయం ఎక్కడ జరుగుతుంది? ప్రజలకు సంబంధించిన సమస్య పరిష్కారం ఏ విధంగా అవుతుంది? ఈ నాడు వెయ్యి ఎకరాలలో ఇండ్లు కట్టుకొన్నారో వారిని దుర్మార్గంగా హెరాస్ చేస్తున్నారు. వారికి మంత్రిగారు ఎస్యూరెన్స్ యివ్వాలి మిగతా ఎన్‌క్రోచ్‌మెంట్స్ విషయంలో ఈ ప్రభుత్వానికి సంబంధం వున్నది. వారి గౌరవాన్ని కాపాడడం గురించి నేను పేర్లు చెప్పడం లేదు. ఖచ్చితంగా సంబంధం వున్నది. Why do you wnat to shield your own people? Why do you facilitate them to encroach the land? ఇంతకన్నా మించింది ఏమి వుంటుంది? ముఖ్యమంత్రిగారు. మంత్రిగారు స్పందించడం లేదు. కాంగ్రెస్ నాయకులు 6 వేల ఎకరాలను స్వాహా చేయడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి మీరు నిస్సహాయంగా వున్నారు. అందచేత మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ ఎస్. యతిరాజారావు (చెన్నూరు):—నేను మనవిచేసేది సబ్ జుడీస్ కాదు సబ్ జుడీస్ అవునా కాదా అనే విషయంలో ఇదివరకు 6 సంవత్సరాలు 7సంవత్సరాలలో జరిగిన అసెంబ్లీ సంగతి తీసుకొంటే ఎన్నో సందర్భాలలో హైకోర్టు మాటర్ పెండింగ్ లో వున్నప్పటికి కూడా మనం హౌస్ కమిటీలు వేసిన సందర్భాలు వున్నాయి. సమరసింహారెడ్డిగారు అప్పుడు అపోజిషన్ లో వుండి కూడా హౌస్ కమిటీలని వాదించడం జరిగింది. సబ్ జుడీస్ అనే పదాన్ని దయచేసి ప్రక్కదారి పట్టించవద్దు. తప్పనిసరిగా సభా సంఘాన్ని వేయాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—దాని మీద నిర్ణయం అయిపోయింది. హౌస్ కమిటిని వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :—మంత్రిగారు మరొకసారి పునరాలోచన చేయాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—ఎన్ని సార్లు ఆలోచించినా దీనిలో హౌస్ కమిటీకి తావు లేదు. మాటర్ హైకోర్టులో పెండింగ్ లో వున్నది.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, ఈ శాసన సభా గౌరవాన్ని కాపాడండి. వారి వ్యక్తిత్వాన్ని నిలపుకోండని, అందరికి సంబంధించిన వ్యక్తిగా పేద ప్రజలకు న్యాయం తలుగజేయండని, ఎన్ని చెప్పినా సరే ఏదో ఒక మొండి వాదన పెట్టుకొంటున్నారు తప్ప, ఇంకొక నిర్ణయం తీసకోలేదు. ఈ హౌస్ న్యాయం చేయడం లేదనే అపవాదులకు మేము గురి కావడం ఇష్టం లేదు కాబట్టి దయచేసి మేము కూడా వాకౌట్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ ఆర్. చెంగారెడ్డి :—(నగరి) స్పీకర్ గారు నేను సమాధానం చెప్పడం జరిగింది. మరి వారు వచ్చే వరకు వెయిట్ చేయవలయునా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వెయిట్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఇది గవర్నమెంట్ భూమి. ఇంత భూమిని ఎవరో ఆక్రమించుకొంటున్నారంటే కూడా ప్రభుత్వం స్పందించకపోతే చాలా విచారకరము. దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. హౌస్ కమిటీకి ఒప్పుకుంటే వారికి కలిగే నష్టం ఏమిటి? కమిటీని వేస్తే ఈ నష్టం వున్నదని వారు చెబితే మేము విరమించుకోడానికి సిద్ధంగా వున్నాము. కనీసం మాకు అర్థం అయినా కావాలి గదా. అర్థం అయితే నిజంగానే ఈ ఇబ్బంది వున్నదని

చెప్పుకోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—కమిటి లేకుండానే చర్యలు తీసుకొంటున్నామని చెబుతున్నారు. ఆస్తిని ప్రొటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు గదా.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఇది ప్రభుత్వ భూమి. దానిని కాపాడవలసిన బాధ్యత మన అందరిపైన వున్నది. ఒక వేళ దానిని కాపాడకపోతే ఎవరయితే దౌర్జన్యంగా ఈ భూమిని ఆక్రమించుకొంటున్నారో వారికి మనం సహకరించినట్లుగా అర్థం అవుతుంది. ఆ పని చేయకూడదు గదా? ఇప్పుడయినా చెడ్డ పనికి పూనుకోవద్దని నేను కోరతున్నాను. వారు స్పందిస్తే సంతోషమే. లేకపోతే నేను కూడా వారితో పాటు బయటకు వెళ్లవలసిన అవసరం ఏర్పడుతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—అన్ని ఆలోచించే నా అభిప్రాయాన్ని సభ ముందు మనవిచేసాను. దీనిలో అలాంటి వాటికి తావు లేదు. కాబట్టి హౌస్ కమిటీ వేసే ప్రసక్తి వుత్పన్నం కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అయితే దీనికి నా నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాను.

(జనతాదళ్ పార్టీ గా. సభ్యుడు వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్ :—6 వేల ఎకరాల ప్రభుత్వ భూమి దురాక్రమణ జరిగినప్పటికి కూడా స్పందించని ఈ ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(ఎం.సి.పి.ఐ. గా. సభ్యుడు వాకౌట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:—ముఖ్యమంత్రిగారు హౌస్‌లోకి వచ్చారు. బహుశ ప్రొసీడింగ్స్ విని వుంటారనే అభిప్రాయం నాకు కలిగింది. బాధ్యతాయుతమైన సభ్యులు ఆందోళన చేస్తున్నారు. 6 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది స్వార్థపరులు కబ్జా చేసుకొన్నారని పేర్లు చెప్పకపోయినా అధికార పార్టీ అని మెన్షన్ చేస్తున్నారు. ఈ సిచ్యుయేషన్‌లో నా మనవి ఏమిటంటే ప్రజలలో ఈ భావం వుండడం మంచిది కాదు. I request the Chief Minister to take a decision to appoint a House Committee, so that everything will be clarified. ఇంత పెద్ద ఒక గంట డిస్కషన్ తరువాత అనవసరంగా కాంప్లికేషన్‌కు దారి తీస్తున్నది. ముఖ్యమంత్రిగారు వచ్చారు కాబట్టి డెసిషన్ తీసుకోవాలి. మేము బాధ్యతగానే చెబుతున్నాము. I appeal once again to the Chief Minister to take a bold decision. Let us have a clear understanding in the minds of the people Try to understand us and try to understand

the people outside. I request once again the Chief Minister to consider it favourably.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు హౌస్ లోపలకు వచ్చారు. నా విజ్ఞప్తి ఏమిటంటే ఇది చాలా సీరియస్ ఎలిగేషన్. 6 వేల ఎకరాలు మాజీ సైనికులకు యివ్వబడిన పొలం ల్యాండ్ గ్రాబింగ్ జరిగిందని చెబుతున్నారు ఇందులో పేర్లు తెలుగుదేశం పార్టీ వారు వుండ నీయ్యండి. కాంగ్రెసు పార్టీ వారు వుండనీయ్యండి, లేక ఇంక ఎవ్వరయినా వుండనీయ్యండి, ఎవరు వుంటే ఏమిటి ఇందులో? గతంలో పోయిన బడ్జెట్ సెషన్ లో కీలకమైన సమస్య వచ్చిన సందర్భంలో తెలుగుదేశం బాధ్యత అని కాంగ్రెస్ వారు అంటే, కాంగ్రెసు వారే బాధ్యులని తెలుగుదేశం వారు అంటే మేము రిక్వెస్ట్ చేశాము. అయ్యా ఇది స్పష్టత రావాలని అంటే, దీని మీద న్యాయంగా ప్రభుత్వం వుందని అనుకొంటే, ప్రభుత్వంమీద అప్రతిష్ట రాకుండా వుండాలనుకొంటే హౌస్ కమిటీని వేయుమని అన్నాము. ముఖ్యమంత్రిగారు అందుకు అంగీకరించారు. అందుకని దయచేసి ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు కాబట్టి కమిటీకి అంగీకరించాలని కోరతున్నాను. అందుకని దయచేసి మా విజ్ఞప్తి ఏమంటే, ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. యిది చాలా సీరియస్ ఎలిగేషను. రెండవ ప్రపంచ యుద్ధ కాలములో యిచ్చినటువంటి పొలాన్ని చాలా పెద్ద మనుష్యులు - తెలుగు దేశము వారి గాని కాంగ్రెస్‌వారు గాని, ఎవరైనా గాని - ఆక్రమించుకొని వున్నారని అంటున్నారు. కాబట్టి హౌస్ కమిటీ వేయడానికి, ఏదో హైకోర్టులో వుంది గాబట్టి అది అడ్డము వస్తుందని అనుకోడానికి లేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించి దీని మీద హౌస్ కమిటీని వేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :—నేను మొదటే మనవి చేశాను. వారి ఎలిగేషన్సు - కాంగ్రెస్ వారు ఎంక్రోచ్ చేశారన్నంత మాత్రనా - It is very easy to level allegations. The very filing of the W.P. was in the year 1989 when this Government was not in power. At that time, which Government was in power? In 1989, the W.P. was filed. An interim order was passed. The matter is seized by the High Court and it is not proper for us to probe which is now taken up by the Court. In the best interest of all us, once the High Court announces it judgment, if it is further necessary, we will take appropriate action. Already, we have instructed the Collector and the S.P. to take appropriate action. That is already in vegue.

శ్రీ పి. నాగేశ్వర రావు :—అధ్యక్షా, చాలా డెలికేట్ యిష్యూ. నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు స్పందించ

లేదు. వీరు రిప్లయి చేశారు. I expected that the Chief Minister will consider it but unfortunately, it was not considered. వారు అన్సర్ చేయలేదు.

మిస్టరు డిప్యూటీ స్పీకర్ :—సమరసింహా రెడ్డి గారు ధరోగా వున్నారు.

**Sri P. Nageswara Rao** :–We have not satisfied with it. We will walk-out.

(Sri P. Nageswara Rao along with his party Hon'Members staged a walkout.)

(Interruptions)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వచ్చారు. సారాంశం విని స్పందిస్తారని అనుకున్నాను. ఇంతకు ముందు సమరసింహా రెడ్డిగారు అది సబ్ జ్యూడీస్ అవుతుందనడం సరైనది కాదు. వారు గతములో యిక్కడ కూర్చున్నప్పుడు అడిగిన సందర్భాలు చాలా వున్నవి. కొన్ని అంగీకరించడం జరిగినవి. అది 1989 లో జరిగింది కావచ్చు. ఆ ప్రభుత్వం బాధ్యత కావచ్చు. మేము కోరిన దానికి స్పందించ లేదు గాబట్టి మేము మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం.) పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

**Sri D.K. Samarasimha Reddy** :–As per the rules, it should not have been put in the Agenda at all, because the matter is subjudice.

Q. No. 5–
* 79–

**Mr. Deputy Speaker** :–Next Question. Mr. Chenga Reddy.

**Sri R. Chenga Reddy** :–Sir, I have already answered.

శ్రీ కె. విద్యాధర రావు :—అధ్యక్షా, . . . . . . (ఇంటరప్షన్స్) సదవగాహన వుండాలి కాంగ్రెస్ సభ్యులకు ఆ క్వశ్చన్ అయిపోయింది, ఇది వేరే క్వశ్చన్. ఇది మినిస్టరు ఫర్ పంచాయతీ రాజ్ కు సంబంధించింది కాదు, మినిస్టరు ఫర్ మైనర్ ఇరిగేషనుకు సంబంధించి. పంచాయతీ రాజ్ మినిస్టరు గారు గత సమావేశములో రిప్లయి యిచ్చారు. But this is the subject pertaining the Minister for MI. It is directed to you. You have already answered this in the last Session. పంచాయతీ రాజ్ మినిస్టరు గారు యిచ్చారు సమాధానం.

మిస్టరు డిప్యూటీ స్పీకర్ :— పంచాయతీ రాజ్ లో మైనరు ఇరగేషను వుంది.

శ్రీ కె. విద్యాధర రావు :—పంచాయతీ రాజ్ మినిస్టరు గారు లాస్ట్ సెషనులో సమాధానం యిచ్చారు – క్వ.నెం. 78. This pertains to Minor Irrigation.

It is again repeated.

**Sri R. Chenga Reddy** :-You put aa separate question.

**Mr. Deputy Speaker** :-Otherwise, you cannot get a reply. చిన్న తరహా సాగు నీటి వనరులు పంచాయతీ రాజ్‌లో వున్నవి, మైనర్ ఇరిగేషన్‌లో వున్నవి. పంచాయతీ రాజ్‌కు పంపించారు, ఆయన రిప్లయి యిచ్చారు.

శ్రీ కె. విద్యాధర రావు :- లాస్ట్ టైము జవాబు యిచ్చారు పంచాయతీ రాజ్ తరఫున, మంత్రిగారికి తెలుసు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :-రెండవసారి అడిగారని సమాధానము యిచ్చాను.

శ్రీ కె. విద్యాధర రావు :-మైనరు ఇరగేషనుకు సంబంధించినంత వరకు ఒక కోటి 85 లక్షల రూపాయలు పశ్చిమ గోదావరి జిల్లాలో కావలసి వస్తే, ఆనాడు ప్లానింగు బోర్డు చైర్మన్‌గా వున్న శ్రీ పద్మనాభం గారు హామీ యిచ్చారు. పనులు చేయుమని అన్నారు. పనులు చేశారు. కాని కేవలం 35 లక్షలు మాత్రమే రిలీజు చేయడం అయింది. మిగతా నిధులు ఎప్పుడు రిలీజు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

ఆర్. చెంగారెడ్డి :-వారికి కావాలంటే సమాధానం పంపిస్తాను.

**Sri K. Vidyadhara Rao** :-The concerned Chariman of the Planning Board, Zilla Parishad, had directed to execute the work. పనులు చేశారు, చేస్తున్నారు. డబ్బు విడుదల చేయుమంటే చేయడం లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :-మీరు అడిగింది పంచాయతీ రాజ్‌లో క్వశ్చన్.

In answered this question. What more do you want?

You put a separate question under minor Irrigation.

శ్రీ కె. విద్యాధర రావు :-దురదృష్టం, వాదనకు దిగుతున్నారు. క్షమించాలి. If you want, I will also enter into an argument.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :-ఆయనకు డిపార్టుమెంటు నుండి వచ్చింది. చెప్పారు.

శ్రీ కె. విద్యాధర రావు :-వారికి సంబంధించింది కాదు అని నేను చెబుతున్నాను. మైనరు ఇరగేషనకు సంబంధించి సమాధానం చెప్పమనండి.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :-స్పెసిఫిక్‌గా మైనరు ఇరగేషను గురించి అడగండి. We have got several notices. This covered your question also.

**Sri K. Vidyadhara Rao** :-There is no question of covering my question. I have not given any notice which covers the Minor Irrigation. One of the Ministers who chaired the Planning Board, had directed the Government machinery to execute the work but the money was not

paid.35 లక్షల రిలీజు చేశరు. ముఖ్యమంత్రిగారికి నేను చెప్పి రిలీజు చేయిస్తామని ప్లానింగు బోర్డులో వారు హామీ యిచ్చారు. ఈనాటి వరకు చర్య తీసుకో లేదు. డబ్బు ఎప్పుడు విడుదల చేస్తారంటే, సమాధానం పంపిస్తామంటున్నారు. ఎక్కడికి పంపిస్తారు? ఏలూరుకా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :—పంచాయతీ రాజ్‌లోని మైనరు ఇరిగేషనుకు సంబంధించి వారికి కావలసిన సమాధానం యిక్కడ వుంది. చెప్పడానికి సిద్ధంగా వున్నాను. ప్లానింగు బోర్డు చైర్మన్ మైనరు ఇరిగేషను గురించి చెపారన్నారు. వారికి కావలసిన సమాధానానికి వేరే ప్రశ్న వేయుమనండి. లేకపోతే సమాధానం పంపించడం జరుగుతుంది. This is nothing to do with that.

మిస్టరు డిప్యూటి స్పీకరు :—మైనరు ఇరిగేషను నుండి రిప్లయి వస్తుంది. if the matter is pertaining to Medium Irrigation.

శ్రీ కె. విద్యాధర రావు :—ఎప్పుడు వస్తుంది? Sir, the importance of the question is understood by one and all. One of the Ministers have given an assurance that the work should be executed and he will put in a word to the Cheif Minister and the funds will be released. ఇంతవరకు రిలీజు కాలేదు. హామీ యిచ్చి మూడు, నాలుగు మాసాలు అయింది. దానికి దయచేసి ఏమి చర్య చేస్తారు?

మిస్టరు డిప్యూటి స్పీకరు :—మైనరు ఇరిగేషనుకు సంబంధించినంతవరకు రిటన్ రిప్లయి పంపించేట్లు చేస్తారు?

శ్రీ కె. విద్యాధర రావు :—ఎప్పుడు పంపించేట్లు చేస్తారు? ఈ సెషన్‌లో నేనా?

మిస్టరు డెప్యూటి స్పీకరు :—ఈ సెషనులోనే.

## మహబూబ్‌నగర్ జిల్లాలో సూపర్‌వైజర్ల పదవులను భర్తీచేయుట

6—

*2592— సర్వశ్రీ సి. నర్సిరెడ్డి, కె. రామచందర్ రావు (కోలాపూర్):- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీరాజ్ క్రింద 100 సూపర్‌వైజర్ల పదవులు ఖాళీగానున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, సదరు ఖాళీలను భర్తీ చేయకుండుటకు గల కారణము లేవి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :—

(అ) మహబూబ్ నగర్ జిల్లాల 44 అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ అసిస్టెంటు మరియు ఇంజనీర్లు (పి.ఆర్.) పదవులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ

(ఆ) చేయడానికి చర్య తీసికోవడం జరుగుచున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలోని 64 మండలాలలో 44 ఇంజనీరింగ్ పోస్టులు ఖాళీగా వున్నవి. డబ్బు ఖర్చు పెట్టడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. వారు అధికారములోకి వచ్చి పది నెలలు అయింది. ఇంతవరకు ఈ పోస్టులను పూరించ లేదు. దానికి కారణం డబ్బు లేకనా లేకపోతే అసమర్థతనా? ఎప్పటికి వాటిని భర్తీ చేస్తారనేది చెబితే బాగుంటుంది.

1.30 మ. శ్రీ ఆర్. చెంగారెడ్డి :—అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి 146 పోస్టులలో 102 పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది, ఇంకా 44 పోస్టులు ఫిలప్ చేయాలి. అధ్యక్షా, మీకు కూడా తెలుసు. గత ప్రభుత్వం ఈ పోస్టులు ఫిలప్ చేయడానికి ఒక బ్యాన్ పెట్టింది. సుమారు 554 పోస్టులు ఇంతకు ముందు శాంక్షను అయి ఫిలప్ చేయవలసి ఉంది. సైక్లోన్ క్రింద ఈ ముఖ్యమంత్రిగారు అమెరికా వెళ్లి వచ్చిన తరువాత ప్రపంచ బ్యాంకునుంచి డబ్బు వచ్చిన సంగతి అందరికీ తెలుసు. ఆ సందర్భంగా 386 పోస్టులు ఈ పంచాయతి రాజ్‌లో ఫిలప్ చేయాలి. పబ్లిక్ సర్వీసు కమీషనుకు మార్చిలో 545 పోస్టుల గురించి వ్రాయడం జరిగింది. అది కోర్టులో పెండింగులో ఉండడంవల్ల త్వరలో నోటిఫికేషను చేస్తామని అంటున్నారు. త్వరగా ఆ 545 పోస్టులకు నోటిఫికేషను చేయడం జరుగుతుంది. మిగిలిన 386 పోస్టులు గురించి కూడా ప్రోసెస్‌లో ఉంది. ఇంతకుముందే 140 పోస్టులు ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సుమారు వారం రోజులలో అది కూడా పూర్తి చేయడం జరుగుతుంది.

## మండల సహకార గృహనిర్మాణ సంఘములకు ఋణాలను మంజూరు చేయుట

7—

*1945—సర్వశ్రీ ఎం. వెంకటేశ్వర రావు (డిచ్పల్లి), కె. రమాకాంత్ (బోధన్), ఎన్. అంజనేయులు (యల్లారెడ్డి)* :—సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆంధ్రప్రదేశ్ సహకార గృహనిర్మాణ సంఘముల సమాఖ్య, మండల సహకార గృహనిర్మాణ సంఘాలకు ఋణాలు మంజూరు చేయుటకు నిలిపివేసిన

విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసుకొనదలచిన చర్య ఏమి?
క్వశ్చన్ నెం. 7

**ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి** :—అధ్యక్షా, ఎ. లేదండి. బి. ఈ ప్రశ్నకు తావు లేదు.

**శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు** :—ఇంతకుముందు ఉన్నటువంటి సొసైటీల స్థాయిని మండల స్థాయికి పెంచడం జరిగింది. గ్రామాలలో మండల స్థాయిలో హౌసింగుకు వేరే ఇచ్చే అవకాశం లేదు. పట్టణాలలో, అర్బన్ ఏరియాలలో ఎన్నో బ్యాంకులు ఎన్నో సౌకర్యాలు ఇవ్వడానికి చాలా ముందుకు వస్తున్నాయి. కనుక విలేజెస్‌లో మండల స్థాయిలో ఫైనాన్సు చేయడానికి ప్రభుత్వం ఈ సంఘాలకు ప్రత్యేకమైన నిధులు ఇస్తారా?

**శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి** :—ఇచ్చిన అప్పులు 76% వసూలు అయితే ఆ సొసైటీలకు ఇస్తున్నాము.

**శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు** :— అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. దీని పరిధిని పెంచారు కాని వాటికి డబ్బులు ఏమీ ఇవ్వడం లేదు. కనుక ఆ సొసైటీనుంచి ఎవరికీ డబ్బు రావడం లేదు. ఈసారి ప్రభుత్వం ఆసొసైటీలకు ప్రత్యేకమైన నిధులు ఏమైనా ఇస్తారా?

**శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి** :—తప్పకుండా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాము.

## ఆర్.టి.సి. బస్సులలో పొగ త్రాగుటపై నిషేధము

8—

***39 — సర్వశ్రీ జి. ఎస్.ఎస్. శివాజీ, (సోంపేట్): కె. ఎర్రన్నాయుడు, (హరిచంద్రపురము)**:—ఆర్థిక, రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పొగ త్రాగరాదు అను నిబంధనను అమలు చేయనందున ఆర్.టి.సి. బస్సులలోని ప్రయాణీకులు అత్యంత అసౌకర్యానికి గురగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని అమలు చేయుటకు అధికారులు తీసికొన్న చర్య ఏమి?

**శ్రీ కె. రోశయ్య** :—

(అ) లేదండి.

(ఆ) 1989, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నియమావళిలో 244వ నియమాన్ని అమలు చేసి ప్రయాణీకులు బస్సులలో పొగత్రాగకుండా ఆరికట్టేందుకు సంస్థ అన్ని చర్యలు తీసుకొన్నది. 1989, డిసెంబరు వరకు గడచిన ఒక సంవత్సరంలో బస్సులలో పొగత్రాగుతుండగా కనుకొన్న 95 మందిని పట్టుకోవడమయింది. వారినుండి జరిమానా క్రింద రూ. 47,274/-ల మొత్తాన్ని వసూలు చేయడమయింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—అధ్యక్షా, 1989 డిసెంబరు వరకు పట్టుకున్నటువంటి కేసులలో 47,274 రూపాయలు వసూలు చేస్తామని మంత్రిగారు చెప్పారు. అందులో ఆర్.టి.సి. సిబ్బంది ఎంతమంది వున్నారు? పొగ త్రాగేవారి కన్నా పొగ పీల్చేవారికి ఎక్కువ జబ్బులు వస్తున్నాయని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక మీరు ఆ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ఆర్.టి.సి. బస్‌లలో మేము ప్రయాణం చేస్తూ చూస్తున్నాము. మీరు అమలు చేస్తున్నారు కాని పకడ్బందీగా అమలు చేయడం లేదు. పొగ త్రాగేవారి ప్రక్కన ఉన్న పాసింజర్సు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక ఆ చట్టాన్ని పకబ్బందీగా అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, 1989లో నమోదు కాబడిన కేసులలో ఆర్.టి.సి. ఎంప్లాయిస్ ఎవరూ లేరు. పొగ త్రాగకుండా నివారించడానికి ఆర్.టి.సి. అన్నీ ప్రయత్నాలు చేస్తున్నది. టివి ద్వారా ప్రచారం చేస్తున్నారు, రేడియో ద్వారా ప్రచారం చేస్తున్నారు, పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇస్తున్నారు. ప్రతి బస్ మీద పొగ త్రాగరాదని వ్రాయడం జరుగుతున్నది. అయితే మొబైల్ కోర్టు ఉన్నటువంటి విశాఖపట్టణం, వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో అటువంటి వారిని పట్టుకొని పెనాలిటీ వేసి డబ్బు వసూలు చేయడం జరుగుతున్నది కాని జిల్లాలలో ఇది సాధ్యం కావడం లేదు. ఎవరైనా పొగ త్రాగుతున్నట్లు కండక్టర్సు నోటీసు చేసినప్పుడు వారి దగ్గరకు వెళ్లి ఇది వద్దని చెబుతున్నారు. చాలామంది వింటారు. ఎక్కడైనా మొరాయించి నేను సిగరెట్ తీసివేయను అని అంటే చేయగలిగింది ఏమీ లేదు. మార్గమధ్యలో కండక్టరు కాని డ్రయివరు కాని ఆర్.టి.సి. బస్‌ను ఆపివేస్తే మిగిలిన పాసింజర్సు పొగ త్రాగేవారిపైన మోరల్‌గా ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతున్నది. గౌరవసభ్యులు చెప్పినట్లు కొన్ని పరిమితమైన నగరాలలో మాత్రమే ఇది పకడ్బందీగా అమలు జరుగుతున్నది. రూరల్ ఏరియాలలో జరగడం లేదు ఇది పర్‌స్యుయేషన్ చేయాలి. ఇది మంచిది కాదని ప్రచారం చేస్తున్నారు. సాధ్యమైనంతవరకు నివారించడానికి ఇంకా ఉధృతంగా ప్రచారం చేస్తాము.

## శ్రీకాళహస్తిలో ఏ.పి. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు నష్టాలు

9–

*1710–(క్యూ)– సర్వశ్రీ పి. రామచంద్రారెడ్డి (పిల్లేరు), పి. నారాయణరెడ్డి (మెదక్): వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లాలోని కొందరు వ్యక్తులనుండి చెడిపోయిన, కల్తీ చేసిన వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేసినందున శ్రీకాళహస్తిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పెద్ద ఎత్తున నష్టపోయిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, బాధ్యులైన వ్యక్తులపై తీసికొన్న చర్య యేమి?

(బి) అయితే అందుకు బాధ్యులయిన వారి మీద ఏమీ చర్య తీసుకున్నారు?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

## అగ్ని గుండాలలో రాగి నిక్షేపాలు

10–

*2424–సర్వశ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురుజాల), ఎ. రాంబాబు (రేపల్లే): గృహ నిర్మాణ మరియు చిన్న తరహా నీటి పారుదల శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా అగ్ని గుండాలలో పరిశుద్ధమైన రాగి నిక్షేపాలు కనుగొనబడిన విషయం వాస్తవమేనా ;

(ఆ) రాగిని సదరు గనుల నుండి వెలికి తీసే పని కొనసాగుట లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, దానికి గల కారణా లేవి?

*గృహనిర్మాణ, చిన్నతరహా నీటిపారుదల, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి (శ్రీమతి ఎన్. ఉమా వెంకట్రామ రెడ్డి):*

(అ) అగ్నిగుండాలలో కనుగొన్న రాగినిక్షేపాలు నాణ్యతలో స్వచ్ఛమయినట్టివి కావు.

(ఆ) అవునండీ.

(ఇ) అగ్నిగుండాల గనులలోనే ఖనిజంలో రాగిపాళ్లు, స్వల్పంగా ఉండడమే ఆ గనుల నుండి రాగిని వెలికి తీయకపోవడానికి ప్రధాన కారణం.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనముల హెచ్చింపు

11–

*1707-(ఎక్స్)-- సర్వశ్రీ ఎమ్. నర్సయ్య (మైదారం), టి. జీవన్ రెడ్డి, జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి):– కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ధరలు పెరిగిన దృష్ట్యా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనములను హెచ్చించే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, దాని వివరము లెవ్వి?

కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్ దాస్):

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

## PRIVATE ENGINEERING COLLEGES

12–

*1599–Sri M. Omkar:– Will the MINISTER FOR TECHNICAL EDUCATION be pleased to state:

(a) whether there is any proposal to permit new private Engineering Colleges on capitation basis in the State;

(b) whether the details relating to the corpus fund, lands provided, the present value of the assets and the manner in which the teaching and non-teaching posts filled up by the different private Engineering Colleges functioning already be placed on the Table of the House; and

(c) whether there is any proposal to take over the existing private engineering colleges by the Government?

**Sri. K. Eswar Kumar:-**

(a) No, Sir

(b) A note showing the details relating to corpus fund, lands to be provided etc. is placed on the Table of the House.

(c) No, Sir.

After coming into force of the provisions of Act. No.5 of Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation fee) Act, 1983 the admissions made into engineering Colleges as well as Polytechnics were strictly based on merit in the common entrance test. With the enforcement of the provisions of the said Act the practice of collection of capitation fee was banned in all educational institutions in Andhra Pradesh. Under this Act any Education institution that admits candidates on the basis of capitation fee shall be punished in the manner as prescribed in the Act. The said Act is still in vogue and hence sthe question of permission or revival of admission on the basis of capitation fee does not arise.

Further as per the Government orders in vogue (G.O.Ms.No. 525, Edn. (W) Department, Dated. 29-11-1983) the managements of Private Engineering Colleges should deposit a sum of Rs. 30 Lakhs in bank in the joint account of private Engineering College and Director of Technical Education and also to provide 30 acres of land for location of an Engineering College. Further to oversee the functioning and management of Private Engineering College two representatives from Government and one from University concerned are also nominated as members of Governing body. With regards to appointment of staff i.e. Teaching and Non-Teaching the Government have constituted selection committees as following:-

Teaching:-

1. Chairman: Vice-Chancellore of concerned University.
2. Chairman of Governing body.
3. Secretary/Correspondent of the College.
4. Principal of College.
5. Concerned Head of the Department of University or Chairman, Board of Studies.
6. Experts to be nominated by Vice-Chancellor of the concerned University.

7. Director of Technical Education.

Non-Teaching:–

1. Chairman/President of the College.
2. Secretary/Correspondent of College.
3. Principal of College.
4. Concerned Head of the Department.
5. Director of Technical Education or his nominee.

Currently there is no proposal under consideration of Government to take over existing private Engineering Colleges. The estimated cost worked out to Rs. 830 lakhs non-recurring and Rs. 83 lakhs recurring expenditure. If Government takes over the all Private Engineering Colleges, the entire recurring expenditure devolves on the Department of Technical Education, which works out to Rs. 1245 lakhs for 15 Engineering Colleges.

All 15 Private Engineering Colleges are not yet recognised by Government. Moreover all the Private Engineering Colleges are not having adequate infrastructural facilities. Therefore, the non-recurring expenditure works out to Rs. 6225 lakhs for 15 Engineering Colleges on the assumption that each institution has invested 50% of the estimated cost of non-recurring expenditure i.e. Rs. 415.00 lakhs. Therefore, it may not be feasible to take over all the Private Engineereing Colleges by Government in the State.

శ్రీ ఎమ్.ఓంకార్:-అధ్యక్షా, టేబులుమీద పెట్టినటువంటి సమాచారం చాలా అసమగ్రంగా ఉంది. మేము అడ్డిన ప్రశ్నకు సంబంధం లేకుండా ఉంది. 15 ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలను గవర్నమెంటు గుర్తించలేదని అన్నారు. విద్యార్థులు చదువుకొంటున్నారు. వారి భవిష్యత్తు ఏమిటి? జి.ఓ. నంబరు 205, తేదీ 20-8-1990న మీరు జారీ చేసారు. ఈ ఇంజనీరింగు కాలేజీలలో 9 వేల రూపాయల వరకు ఒక్కొక్క విద్యార్థినుంచి మీరు ఫీజు తీసుకోవచ్చు. ఈ 9వేలు రూపాయలలో 5,250 రూపాయలు టీచర్సు శాలరీస్, నాన్ టీచింగు స్టాఫ్ శాలరీస్, హెచ్.ఆర్.ఎ., డి.ఎ. ప్రోవిడెంటు ఫండు వగైరాకు అని పెట్టారు కదా. అయితే దానిని కూడా మీరు రద్దు పరచి 10 వేల రూపాయల వరకు ఫీజులు పెంచి ఈ షరతులు లేకుండా చేయాలని ఇంజనీరింగు కాలేజీల మేనేజిమెంట్సువారు మీమీదకు వచ్చిపడి ఇన్‌ఫ్లూయన్సు చేస్తున్నారు. దాదాపుగా రేపోమాపో జి.ఓ. విడుదల కాబోతున్నదని అంటున్నారు. దీనిని గురించి ఏమిటి? అధ్యక్షా, నావి

మూడు ప్రశ్నలు 1. 15 ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలు ఎవైతే ఉన్నాయో వాటిని ప్రభుత్వం గుర్తించలేదని మంత్రిగారు అన్నారు. వాటిలో చదువుకొంటున్న విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి? 2. జి.ఓ.ఎమ్.ఎస్. నంబరు 205 క్రింద 9 వేల రూపాయలు వసూలు చేసుకోవచ్చునని అన్నారు. ఆ వసూలు చేసిన ఫీజులో టీచింగు, నాన్‌టీచింగు, ప్రోవిడెంటు ఫండు వగైరాల క్రింద ఎంతెంత శాలరీస్ కేటాయించారో అది నాన్‌డైవర్టబుల్ అని కూడా స్పష్టంగా చెప్పారు. 3. ఈ జి.ఓను రద్దుచేసి 10 వేల రూపాయలవరకు ట్యూషన్ ఫీజు పెంచి మళ్లీ ఆ రకంగా టీచింగు, నాన్‌టీచింగు స్టాఫ్‌కు జీతాలు వగైరా షరతులు పెట్టకుండా జి.ఓ. విడుదల చేయబోతున్నారట. అది నిజమా?

1.40 మ. శ్రీ కె. ఈశ్వరకుమార్:- గౌరవ సభ్యులు చేసిన మూడు ప్రశ్నలలో మొదటి ప్రశ్నకు ఈ 15 ఇంజనీరింగు కాలేజెస్‌కు ఎ.ఐ.సి.టి. రికగ్నిషను రాలేదని తెలిసినదే. 1988 సంవత్సరములో సపరేట్ బాడీ పెట్టడం జరిగింది. రికగ్నిషను విషయం సెంట్రల్ గవర్నమెంటు చేతిలో ఉంటుంది. రికగ్నిషను వచ్చిన తరువాత ఉన్న కాలేజెస్‌కు ఎక్కువ ఫండ్సు రావడం జరుగుతుంది. స్టూడెంట్స్ భవిష్యత్తు ఏమిటని గౌరవసభ్యులు అడిగారు. రికగ్నిషను గురించి ఎ.సి.ఇ.టి.జనరల్ బాడీ మీటింగులో వరుసగా ఆల్ఫాబేటుగా తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్, బీహారు, చండిఘర్, సంబంధించిన మినిష్టర్సును తీసుకోవడం వలన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మినిష్టరును నేను కూడా సభ్యుడుగా ఆ మీటింగులో పాల్గొనడం జరిగింది. ఆ సమావేశంలో నేను ఆనరబుల్ మినిష్టరును ఇమిడియేట్‌గా టీమ్సును పంపించి ఆ 15 కాలేజీలకు రికగ్నిషను యిప్పించవలసిందిగా కోరడం జరిగింది. అందుకు చైర్మన్‌గారు వాగ్దానము చేశారు. రెండవది కాలేజీ ఫీజు స్ట్రక్చరుకు గురించి మీరు వేసినటువంటి ప్రశ్న యిప్పుడు మీరు వేసినటువంటి సప్లిమెంటరీకి సంబంధం లేదు. మీరు కనుక కోరితే సమాధానం చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ యం. ఓంకార్ :- ఫీజు వసూలు చేయడం లేదని మీరు అన్నారు. కాంక్రీటుగా మీకు చూపిస్తూన్నాను. జి.ఒ. నెంబరు 205ను 20-8-1990 తేదీన ఇష్యూ చేశారు. అందులో 9000 రూపాయలు వసూలు చేయవచ్చునని అన్నారు. 5250 రూపాయలు టీచర్సు సేలరీస్ క్రింద, టి.ఎ.ల క్రింద హెచ్.ఆర్.ఎ.ల క్రింద మొదలైన వాటి క్రింద తతిమ్మాది అని మీరు ఆర్డరు ఇష్యూ చేశారు. ఫీజు లేదని అంటున్నారు. రెండవవైపు వసూలు చేయమని అంటున్నారు. రెలివెన్సు లేదని అంటున్నారు. రెలివెన్సు ఉంది. యిప్పుడు ఆ జి.ఒ.ను రద్దు చేస్తూన్నారు. మరొక జి.ఒ.ను ఇష్యూ చేస్తూన్నారు. 9000 రూపాయల నుంచి 10 వేల రూపాయలు చేస్తున్నారు. టి.ఎ.హెచ్.ఆర్.ఎ.

విషయంలో కూడదని అంటున్నారు. కాని అంగీకరించబోతున్నారు యిప్పుడు. అంగీకరిస్తున్నారని మాకు తెలిసినది. ఇర్రెలెవెంట్ ఎట్లాగు అవుతుంది?

శ్రీ కె. ఈశ్వరకుమార్:- ఫీజు కలెక్టు చేయడం లేదని కాదు. కపిటేషను ఫీజు వసూలు చేయడం లేదని చెప్పడం జరిగింది. ఫీజు స్ట్రక్చరు గురించి, జి.ఒ. గురించి తెలియచేశారు. జి.ఒ.లో 5250 రూపాయలు స్టాఫ్ గురించి, 35 00 రూపాయలు నాన్ టీచింగు స్టాఫ్ గురించి కేటాయించడం జరిగింది.అట్లాగే 250 రూపాయలు స్పెషల్ ఫీజు క్రింద ఏర్పాటు చేసి జి.ఒ. యివ్వడం జరిగింది. కాకపోతే మేనేజిమెంటు యింకొక రిప్రజెంటేషన్ యిచ్చినప్పుడు స్టాఫ్ విషయంలో ఎంతమంది ఉండాలనే విషయంలో 240 ఇన్ టేక్ అయితే యింతమంది 300 మంది ఇన్ టేక్ అయితే యింతమంది ఉండాలని స్పెసిఫిక్‌గా మీరు మెన్షన్ చేయడం వలన 5250 రూపాయలని సపరేట్‌గా పెట్టడం వలన కొన్ని యిబ్బందులున్నాయని వారు చెప్పడం వలన వారు స్టాఫ్‌కు పే చేయనలసింది యిందులో మెన్షన్ చేయడం జరిగింది. 240 మంది ఇన్ టేక్ ఉన్న కాలేజీలో 8 మంది ప్రొఫెసర్సు, ఒక ప్రిన్సిపాల్, 16 మంది ప్రెసిడెంట్ ప్రొఫెసర్సు, 30 మంది లెక్చరర్సుకు పేమెంటు యివ్వవలసిన అవసరం ఉందని క్లియరుగా జి.ఒ.లో మెన్షను చేశారు. 300 ఇన్ టేక్ ఉన్న కాలేజీలో 10 మంది ప్రొఫెసర్సు, ఒక ప్రిన్సిపాల్, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్సు, 47 మంది లెక్చరర్సుకు పేమెంట్ చేయాలని జి.ఒ.లో మెన్షన్ చేశారు. స్కేల్సు విషయంలో ఎ.సి.ఇ.టి. స్కేల్సు యివ్వాలని మెన్షను చేయడం జరిగింది. అందువల్ల స్పెషల్‌గా 5250 రూపాయల విషయం మెన్షను చేయవలసిన అవసరం లేదనే ఉద్దేశ్యము వలన యింకొక జి.ఒ. ఇస్యూ చేస్తున్నారు.

శ్రీ యం. ఓంకార్ :- ఎయిడెడ్ స్కూల్సు విషయంలో మేనేజిమెంటు మోసము చేస్తున్నదని చెక్కులు రూపములో ఇస్తున్నాము. మీరు ఫీజు పెంచుతున్నారు. సేలరీ లేదు, నాన్ టీచింగు స్టాఫ్‌కు లేదు. ఎ.సి.ఇ.టి. స్కేల్సు అమలు చేస్తారు, అవి యిందులో కేటాయించడం లేదని అంటున్నారు. అప్పుడు వారు గుడిని, గుడిలో లింగాన్ని మింగేస్తారు. 9 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచుతున్నారు. అటువంటప్పుడు మీరు కండిషన్సు ఎందుకు విత్‌డ్రా చేస్తున్నారు. దీని గురించి దయచేసి మంత్రిగారు పునరాలోచన చేస్తారా?

శ్రీ కె. ఈశ్వరకుమార్:- కండిషన్సు ఏమి విత్‌డ్రా చేయడం లేదు. 5250 రూపాయలు — సపరేట్‌గా 6250 రూపాయలు — కాలేజి ఫస్ట్ ఇయరులో 10 వేలు, రెండవ సంవత్సరము 6,250 రూపాయలు ఉంటుంది. అందులో 5250 రూపాయలు సేలరీస్ గురించి అని క్లియరుగా మెన్షరు చేయడం జరిగింది.

శ్రీ జి. ముద్దుకృష్ణనాయుడు :- ఒక మంత్‌లో రెండు జి.ఓ.లు ఎందుకు ఇస్యూ చేశారు. ఒకసారి 9000 రూపాయలని, రెండవది 10,000 రూపాయలని ఎందుకు చేశారు? ఎన్ని చేతులు మారాయి....

## UPGRADATION OF RESIDENTIAL SCHOOLS INTO JUNIOR COLLEGES

13–

*1707(J) Q.–**Sarvasri C. Vittal Reddy (Narsapur), A. Madhava Reddy, D. China Mallaiah, C. Narsi Reddy, P. Nageshwara Rao, N. Raghava Reddy, and V. Narayana Rao (Mungodu):-** Will the MINISTER FOR SECONDARY EDUCATION and SOCIAL WELFARE be pleased to state:

(a) whether it is a fact that an amount of Rs. 81 lakhs is allotted in the Social Welfare Department funds, in the 1990-91 budget, f- upgrading the 3 Social Welfare Scheduled Castes Residential Schc into Junior Colleges in Rayalaseema, Telangana and Andhra are. of the State; and

(b) if, so, the steps taken to examine the said proposals without delay, and to amend the rules, if necessary and accord permission for the same?

**Smt. J. Geetha Reddy**

(a) Yes Sir,

(b) The Education Department who have been consulted in the matter have stated that as per Rules upgradation is not possible. However, they have stated they can be permitted to be established within the premises of an existing institution with the prior approval of Government provided the Education Agency is prepared to provide prescribed arrangements like accommodation etc., and suggested to consult the State Council of High Education and Director of Intermediate Education for relatxation of the rules. Action is being taken accordingly.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :- రాష్ట్రంలో నూతనంగా మూడు ప్రాంతాలలో యస్.సి. విద్యార్థులకు రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని ఫైనాన్స్ మినిష్టరు గారు ప్రకటన చేశారు. బడ్జెట్‌లో దీని గురించి కేటాయించారా? మంత్రిగారిని అడుగుతున్నాను. వీటిని ప్రారంభించడానికి

విద్యామంత్రిగారు ఇంటర్మీడియేట్ బోర్డుకు పంపితే అక్కడ ఎందుకు మూడు మాసాలు నుంచి పెండింగులో ఉన్నాయి ప్రపోజల్సు. గవర్నమెంటుకు ఎప్పుడు పోతుంది? హైయ్యరు ఎడ్యుకేషనుకు ఎప్పుడు పోతుంది? ఎప్పుడు శాంక్షను చేస్తారు? ఈ కాలేజీలు ఎప్పుడు ప్రారంభిస్తారు? దయచేసి మంత్రిగారు సభకు స్పష్టముగా చెప్పాలి. సంవత్సరము దాటి పోతున్నది. ఎప్పటిలోగా ఓపెన్ చేస్తారు? విద్యాసంవత్సములో ఎప్పుడు ప్రారంభిస్తారు? అసలు ప్రారంభిస్తారా? లేదా?

డాక్టరు జె. గీతారెడ్డి :— వారితో సంప్రదింపులు జరుపుతున్నాము. ఒప్పుకు నేలాగున్నారు. తర్వాలో డెసిషను తీసుకుంటాము.

## ప్రకాశం జిల్లా పాలశీతలీకరణ కేంద్రముచే బకాయిల చెల్లింపు

14—

*1698–(హెచ్)–సర్వశ్రీ కె.పి. కొండారెడ్డి (మారపూర్), ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు), యన్.పిచ్చిరెడ్డి (దర్శి):— పాడి పరిశ్రమాభివృద్ధి మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, ఒంగోలులోని పాలశీతలీకరణ కేంద్ర యాజమాన్యము, పాల ఉత్పత్తిదారులకు 1986 నుండి 50 లక్షల రూపాయలు చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రకాశం జిల్లా పాల ఉత్పత్తి దారుల సంఘము మీద నిధుల దుర్వినియోగము గూర్చి సమగ్రమైన విచారణకు ప్రభుత్వము ఉత్తరవు చేయుటకు యోచిస్తారా?

గౌరవనీయులైన పాడి పరిశ్రమాభివృద్ధి గా జి.వి. శేషు

(అ) లేదండీ.

(ఆ) ప్రకాశం జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం నిధులు దుర్వినియోగం చేయలేదని విషయాన్ని ఒంగోలులోని జనరల్ మేనేజరు తెలియచేశారు. ఆ సంఘం వ్యవహారాల గురించి విచారణ జరిపే నిమిత్తం సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రారు హోదాగల ఒక సీనియరు అధికారిని నామినేటు చేయడానికి సహకార సంఘాల కమీషనరు, రిజిస్ట్రారును కోరడం జరిగింది.

1.50 మనన

చాలామంది ప్రతిపక్ష సభ్యులు లేచి కేకలు వేశారు

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:- కొండారెడ్డి గారూ.....

(ముద్దు కృష్ణమనాయుడు గారు లేచి ఏదో చెప్పబోయారు.)

శ్రీ జి.వి. శేషు:- ముద్దు కృష్ణమనాయుడు గారు ఎందుకు అరుస్తారు. మీకు సమాధానం కావాలంటే ప్రశ్న వేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— కొండారెడ్డి గారూ ప్రశ్న వేయండి.

శ్రీ కె.పి. కొండారెడ్డి:— యింత గొడవగా ఉంటే ఏమి అడగను....

ముద్దు కృష్ణమనాయుడు :— అధ్యక్ష....

శ్రీ జి.వి. శేషు:— వారు ఎందుకు ఆందోళన పడుతున్నారో నాకు అర్థము కావడము లేదు.

(ఇంటరప్షన్స్ )

కలిస్తేనే పాలు యిచ్చేది. ఆఫ్‌కోర్సు......

ఆవులు ఎద్దులు -- బర్రెలు దున్నపోతులు, కలిస్తేనే పాలు యిచ్చేది.

(ఇంటరప్షన్స్)

(చాలామంది ప్రతిపక్ష సభ్యులు లేచారు)

గౌరవ సభ్యులు:—కూర్చో, కూర్చో.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— కె.పి. కొండారెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ జి.వి. శేషు:—గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:— పాయింటు ఆఫ్ ఆర్డరు. దయచేసి రికార్డ్సు చూడండి. మీ కన్వీయన్స్ కోసము రికార్డ్సులోకి వెళ్లండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ప్రతి చిన్న విషయానికి — ఆవులు, దున్నపోతులు బర్రెలు గురించి —

శ్రీ యం. రఘుమారెడ్డి:— పాయింటు ఆఫ్ ఆర్డరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ప్రతి చిన్న విషయానికి పాయింటు ఆఫ్ ఆర్డరు ఏమిటండి. ట్రైప్లింగు... టైము వేస్ట్ అవుతున్నది. ఏమిటండి మీ పాయింటు ఆఫ్ ఆర్డరు.

శ్రీ యం. రఘుమారెడ్డి:— మంత్రిగారు సమాధానం చెబుతూ కలిస్తే పాలు యిస్తాయని చెప్పారు. యిది సభా సాంప్రదాయమా? దీనిని బట్టి వారికున్న భాషా పరిజ్ఞానం తెలుస్తుంది. వారు అన్న మాటలు రికార్డ్సు నుంచి తొలగించాలి.

శ్రీ కె. విధ్యాధరరావు:— ఉండనీయండి. వీరికున్న పరిజ్ఞానం ప్రజలకు

తెలియాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— అధ్యక్షా, ఉండాలి .......పాయింట్ ఆఫ్ ఆర్డరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ఏమిటండి పాయింటు ఆఫ్ ఆర్డరు.....యింతకు మునుపే జగన్‌మోహన్‌రావు గారు చెప్పలేరు అని నమరసింహారెడ్డి గారికి ఆ పోర్టుఫోలియో యిచ్చారు. శేషు గారు కలిస్తే పాలు యిస్తాయని అంటున్నారు. రాష్ట్రంలో ఉండే ఆవులు ఆయన మాటలు వింటే చాలా బాధ పడతాయి.

శ్రీ కె. విద్యాధరరావు:— పాయింటు ఆఫ్ ఆర్డరు.....

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— క్వశ్చను అవర్‌లో పాయింటు ఆఫ్ ఆర్డరు ఉంటుందా? మంత్రిగారు ఏదో పొరపాటున ఉచ్చరించారు. ఆమాటను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:— ఒక చిన్న క్లారిఫికేషను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— అది రిప్లయికి సంబంధించినది కాదు. క్వశ్చనుకు సంబంధించినది కాదు..... స్లిప్పింగు ... పొరపాటున ఉచ్చరించడం జరిగింది. ఆ మాటను నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. కొండారెడ్డి గారు అడగండి.

శ్రీ కె.పి. కొండారెడ్డి:— పాయింటు ఆఫ్ ఆర్డరు యిస్తారా? లేదా?... పాయింట్ ఆఫ్ ఆర్డరు యివ్వాలి. హాస్యాస్పదంగా తీసుకోవద్దు. మంత్రిగారు సమాధానం ప్రకృతి విరుద్దంగా ఉంది. బాధ్యత గా మంత్రిగారు ఆ విధంగా మాట్లాడకూడదు. వారి మాటను రిపీట్ చేయదలచుకోలేదు. దీని గురించి మంత్రిత్వ శాఖ వేరే ఉందా? వారు క్షమాపణ చెప్పాలని కోరాలి. దీనిని ఆషామాషీగా తీసుకోవద్దు అధ్యక్షా.

తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:— మహిళలను మాట్లాడనివ్వండి.

శ్రీ కె. బాపిరాజు:— నేను హౌస్‌కు రిక్వెస్ట్ చేస్తున్నాను. సిస్టర్సు దయచేసి వినండి అమ్మ ముద్దుకృష్ణమ నాయుడు గారికి స్త్రీల పట్ల వున్న జాలి మాకూ ఉంది. వారికి ఎంత ఆవేదన, బాధ ఉందో నాకు అంతే ఉంది.

2.00 మనస శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- మా లేడి లెజిస్లేటర్సు ఈ అసెంబ్లీలో ఉండాలా వద్దా? ఇది చూస్తే ఏదో మాట్లాడేటట్లు ఉందిగాని ఒక గౌరవమైనటువంటి సభలో మాట్లాడిన విధంగా లేదు. గౌరవనీ యులైనటువంటి మంత్రులు కూడ ఇలా అసభ్యకరంగా మాట్లాడడం... మేము

లేడీ లెజిస్లేటర్సువు, ఈ అసంబ్లీలో ఉండాలా వద్దా దయచేసి చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— మినిస్టరుగారు మాట్లాడిన దాంట్లో ఉన్న అబ్జ క్షనబుల్‌గా ఉన్న మాటలను రికార్డు నుంచి తొలగిస్తాము తప్పకుండాను. ప్లీజ్ డు నాట్ గెట్ ఎజిటేటెడ్.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు గౌరవ మంత్రి పర్యుల యొక్క సమాధానంలో వచ్చినదానిని ఏదో ఇంటర్‌ప్రెటేషన్‌తో చేయకుండా సరే తొలగించాము అన్నారు. తొలగించే హక్కు మీకు ఉంది. నా పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమిటంటే ఇప్పుడు గౌరవ సభ్యురాలు మాట్లాడిన దాంట్లో కూడ చాల అభ్యంతరకరమైన విషయాలు ఉన్నాయి. వాటిని కూడ తొలగించమని కోరుతున్నాను. అది నా పాయింట్ ఆఫ్ ఆర్డరు. అది మన గౌరవానికి మర్యాదకు సంబంధించిన విషయం.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, దయ ఉంచి, గతములో శాసన సభ్యులుగా ఉండి మరణించిన వారిని గురించి మనం కొన్ని సంతాప తీర్మానాలు పెట్టు కున్నాము. కాని 2-00 గంటలు అయినప్పటికీ ఇప్పటివరకు వాటిని స్టార్టు చేయలేకపోయాము. చాల దురదృష్టము. కాబట్టి మనం ప్రొసిడింగ్సు ఆఫ్ వెంటనే కండొలెన్సు మోషన్సుని తీసుకుంటే బాగుంటుందని నేను సభకు అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా , మామూలుగా గౌరవ సభ్యులు ఒక మాట మీద ఉద్రేకపడడం వాతావరణం అంతామారిపోవడం జరుగుతుంది. మంత్రిగారు ఒక మాట అన్నారు. దానిని వారు కరెక్టు చేసుకున్నారు. తమరు దానిని రికార్డునుంచి కూడ తొలగించారు. ఇక ఈ స్టేజిలో దీనిని ఆపుచేయడం మంచిది. ఇక మనం ముందుకు పోవడం మంచిది .

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— గౌరవ సభ్యురాలు చెప్పిన పదం అట్లాగే రికార్డులో ఉంచడం మంచిదేనా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— నేను ఏమి తప్పు మాట్లాడినాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— కాని దానిలో డిరాగేటరీ పదం ఒకటి ఉంది. ఆ ఒక్క పదం తొలగించేస్తాము.

శ్రీ కె.పి. కొండారెడ్డి:— గత ప్రభుత్వం ఆరు సంవత్సరాల కాలంలో ప్రకాశం జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం నుంచి, 50 లక్షల రూపాయలు వసూలు చేసింది. అట్లా వసూలు చేసిన మాట వాస్తవమేనా? ప్రభుత్వం

నుంచి పర్మిషన్ తీసుకునే జనరల్ మేనేజరుగారు ఖర్చు పెట్టినారా? మంత్రి గారు సమాధానం చెబుతా మేము హైయ్యర్ ఆఫీసర్లును ఎంక్వయిరీ చేసినాము అన్నారు అక్కడ ఉన్న ఉద్యోగస్తులను అక్కడనే ఉంచి ఎంక్వయిరీ చేస్తే న్యాయం జరగదు. అందువల్ల వారిని వెంటనే బదిలి చేస్తారా? లేదా?

శ్రీ జీ.వి. శేషు:— అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఈ బకాయిలు అనేటటువంటి పదం ఉపయోగించారు. అది బకాయిలు కాదు.

(ఇంటరప్షన్సు)

పాల ఉత్పత్తి దారుల సంఘాలు అన్నీ కూడ అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో అప రేషన్ ఫ్లడ్ II ఏర్పడి ఈ మిల్క్ ఫ్యాక్టరీ అనేటటువంటిది కానస్ట్రక్షన్ కాబడింది దానిమీద అక్కడ ఉండేటటువంటి యూనియన్‌లో ఉన్నటువంటి రెజిష్టర్డు కో-ఆపరేటివ్ సొసైటీ అన్నీ కూడ కలిపి మన ప్రభుత్వము కొంత ఇతరత్రా ఇచ్చేటటువంటి ఫండ్సు సరిపోనందువల్ల వారు టోటలుగా ఒక జనరల్ బాడీ మీటింగు పెట్టుకుని ఒక రిజల్యూషన్ పాస్ చేసుకోవడం జరిగింది. ఫండ్సు రెయిజ్ చేసుకోడానికి ఆ మేరకు జరిగినటువంటి దాంట్లో ఒక్కొక్క సంవత్సరం కొద్ది కొద్దిగా రెండు మూడు రోజులకు అట్లా నాలుగు రోజులకు అట్లా మిల్కు ప్రొడ్యూసర్సు దగ్గర నుంచి మిల్కు వాటన్నిటికి పేమెంట్సు స్టాప్ చేసి 52 లక్షల 72 వేల రూపాయలకి వారు ఎమవుంటు రెయిజు చేసి పెట్టుకోవడం జరిగింది. ఆ ఎమవుంటుని సొమ్ములుగా ల్యాండు కొనుగోలు విషయంలోను ఇతరత్రా ఎవరు సప్లయి ఉపయోగించుకోడానికి పెట్టినారు. తరువాత దీనిమీద సభలో ఇంతకుముందే చెప్పినారు. ఎంక్వయిరీ వేయడం కూడ జరుగుతూ ఉంది. అవసరమైతే ఇక్కడ న్యాయం జరగదు అనుకుంటే అక్కడ ఉన్న ఆఫీసర్సుని వీలుంటే ట్రాన్స్ఫరుచేసి తప్పనిసరిగా న్యాయం చేకూరుస్తాను అని చెప్పి గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ఒక్కొక్క సప్లిమెంటరీ వేయాలి. ఇప్పటికే లేటు అయి పోయింది. ఇప్పుడు దివంగతులైనటువంటి కొంత మంది సభ్యుల పేర్లు సమాచారంతో మనకు వచ్చినాయి. వారికి సంతాప తీర్మానాలు చెయడం ఈ వేళ ఎజెండాలో ఉంది కాబట్టి తీర్మానాలు నేను మూవ్ చేస్తాను. తరువాత మనందరం రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి శ్రద్ధాంజలి ఘటిద్దాము.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు

(1) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వడ్డి రంగారావు మృతిపట్ల సంతాపము:—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—శ్రీ వడ్డి రంగారావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభుతిని తెలియజేస్తున్నారు.

శ్రీ వడ్డి రంగారావుగారు 1978 వ సంవత్సరంలో మచిలిపట్నం నియోజిక వర్గం నుండి మొదటి సారిగా జనతా పార్టీ అభ్యార్థిగా శాసన సభకు ఎన్నికయ్యారు. తరువాత వీరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 1984, 1985 సంవత్సరాలలో రెండు సార్లు అదే నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. వీరు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. వీరు స్వాతంత్ర సమర యోధులు. వీరు అగస్టు 20వ తేదీన మచిలిపట్నం స్థానిక ఆసుపత్రిలో గుండె పోటుతో మృతి చెందారు.

(2) ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఆర్ నారాయణ రెడ్డిగారి మృతి పట్ల సంతాపం:

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— శ్రీ ఆర్ నారాయణ రెడ్డిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ ఆర్ నారాయణ రెడ్డిగారు 1983 సంవత్సరంలో మదనపల్లి నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎన్నికయ్యారు. మరల అదే నియోజకవర్గం నుండి 1983లో కూడ ఎన్నికయ్యారు. వీరు జిల్లాలో అజాతశత్రువుగా పేరొంది తమ నియోజిక వర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.వీరు జూన్ 28వ తేదీన గుండె పోటుతో మృతి చెందారు.

**2.10 మ.** (3) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ డి. వెంకటరావుగారి మృతిపట్ల సంతాపం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ డి. వెంకటరావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభుతిని తెలియజేస్తున్నారు.

శ్రీ డి. వెంకటరావుగారు 1978వ సంవత్సరంలో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. తరువాత వీరు 1983లో తెలుగు దేశం పార్టీలో చేరి 1985లో అదే అదే నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్షక పరిషత్ పర్సన్ ఇన్‌చార్జిగా పనిచేశారు. వీరు రాజకీయాలలో నలభై ఏళ్ల అనుభవం గడించారు. వీరు గత ఆగస్టు 8వ తేదీన గోపాలపురంలోని తమ స్వగృహంలో నిద్రిస్తుండగా సాయుధ తీవ్రవాదుల ఘాతుకానికి గురై అకాలమరణం చెందారు.

(4) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఉమరుఖాను పఠాను గారి మృతి పట్ల సంతాపం....

*మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—* ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఉమరుఖాను పఠాను గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ ఉమరుఖాను పఠాను గారు 1983వ సంవత్సరంలో గుంటూరు—1 నియోజకవర్గం నుండి నియోజకవర్గం నుండి మొదటుసారి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు జిల్లా తెలుగు దేశం పార్టీ సంయుక్త కార్యదర్శిగాను, మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ పనిచేశారు. వీరు నియోజకవర్గం అభివృద్ధికై చాలా పాటుపడినవారు. వీరు జూన్ 3వ తేదిన సాయంత్రం గుండెపోటుతో మరణించారు.

(4) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాత్తి వెంకట కూర్మి నాయుడు గారి మరణం పట్ల సంతాపం.

......

*మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—* ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కాత్తి వెంకట కూర్మినాయుడుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ కాత్తి వెంకట కూర్మినాయుడుగారు 1953 మరియు 1978వ సంవత్సరములలో బొబ్బిలి నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు స్వాతంత్రోద్యమ కాలంలో చురుకుగా పాల్గొన్నారు. వీరు నిగర్వి వీరు బలహీన వర్గాల అభ్యున్నతికై చాలా పాటుపడివారు. వీరు కొంతకాలం అస్వస్థులుగా వుండి జూన్ 18వ తేదివ మృతి చెందారు.

(6) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి.వి. చౌదిరిగారి మృతి పట్ల సంతాపం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ పి.వి. చౌదరిగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ పి.వి.చౌదరిగారు 1972వ సంవత్సరంలో అనంతపూర్ నియోజకవర్గం నుండి మొదటిసారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1973లో శ్రీ పి.వి. నరసింహారావుగారి మంత్రివర్గంలో తొలిసారిగా మంత్రి అయ్యారు. తరువాత ఆయన 1978లో శాసన మండలి సభ్యునిగా ఎన్నికయి శ్రీ చెన్నారెడ్డి, శ్రీ అంజయ్యగారి మంత్రి వర్గాలలో దేవాలయ, జవుళి, పురపాలక శాఖల మంత్రిగా ఉన్నారు. ఆయన పార్టీలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షునిగాను, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగాను పనిచేశారు. ముప్పయి ఆరేళ్లపాటు ఎ.ఐ.సి.సి. సభ్యునిగా కొనసాగారు.వీరు జూలై 4వ తేదీన అనంతపురంలో గుండెపోటుతో మృతి చెందారు.

(7) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.ఎస్. నారాయణగారి మృతి పట్ల సంతాపం.

......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.ఎస్. నారాయణగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ కె.ఎస్. నారాయణగారు 1962, 1967 సంవత్సరాలలో సికిందరాబాదు నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు హైదరాబాదు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎం.పి.గా ఎన్నికయ్యారు. వీరు స్వాతంత్ర్యసమర యోధులు. వీరు సెప్టెంబరు 10వ తేదీన హైదరాబాదులోని ఉస్మానియా అనుపత్రిలో మృతి చెందారు.

(8) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వై.వి. వీరభద్రగౌడ్‌గారి మృతి పట్ల సంతాపం.

......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వై.వి. వీరభద్రగౌడ్‌గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.......

శ్రీ వై.వి. వీరభద్రగౌడ్‌గారు 1962వ సంవత్సరంలో ఎమ్మిగనూర్ నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి అధ్యక్షుడిగా పని చేశారు. వీరు సెప్టెంబరు 7వ తేదీన మద్రాసులోని విజయా హాస్పటల్‌లో బైపాస్ సర్జరీ జరిగిన కొద్ది గంటలలో మరణించారు.

(9) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ యు. రంగబాబుగారి మృతి పట్ల సంతాపం.

......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ యు. రంగబాబుగారి మరణంపట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ యు. రంగబాబుగారు 1957వ సంవత్సరంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం నుండి మొదటిసారిగా శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు నియోజకవర్గం అభివృద్ధికై చాలా పాటుపడినారు. వీరు నిగర్వి బలహీనవర్గాల అభ్యున్నతికై పాటుపడినారు. వీరు అస్వస్థులుగా వుంటూ ఇటీవలనే మృతి చెందారు.

(10) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బోయిన రాజయ్యగారి మృతి పట్ల సంతాపం.

......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బోయిన రాజయ్యగారి మరణంపట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ బోయిన రాజయ్యగారు 1955వ సంవత్సరంలో సాలూరు నియోజకవర్గం నుండి మొదటిసారిగా ఎన్నికయ్యారు. మరల వీరు 1967, 1983, 1985 సంవత్సరాలలో కూడా ఎన్నికయ్యారు. వీరు తెలుగు దేశంలో 1984వ సంవత్సరంలో అపద్ధర్మ ప్రభుత్వ గయాంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు. వీరు గత నాలుగేళ్లుగా పక్షవాతంతో బధపడుతూ సెప్టెంబరు 16వ తేదీన తన స్వగ్రామమనై సేరెల్లవలవలో మృతి చెందారు.

(11) ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ అంబళ్ల రాజారాంగారి మృతి పట్ల సంతాపం.

......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఆంధ్రప్రదేశ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ అంబల్ల రాజారాంగారు మరణంపట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ బోయిన రాజయ్యగారు 1978వ సంవత్సరంలో బుగ్గారం నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు కోరట్ల పంచాయతి సమితి అధ్యక్షునిగా చాలా కాలం పాటు ఉన్నారు. వీరు నిగర్వి నియోజకవర్గం అభివృద్ధికై చాలా కృషి చేసినారు. వీరు కొంత కాలం అస్వస్థులుగా వుండి ఇటీవలి కాలంలోనే మరణించారు.

వీరందరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాం.

(గౌ. సభ్యులందరు లేచి నిల్చుని రెండు నిముషముల పాటు మౌనం పాటించారు.)

—**—

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Deputy Speaker:- The papers to be laid on the Table of the House are deemed to have been laid.

1. Copy of the A.P. Yogadhyayana Parishad (Repeal) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 6 of 1990).

2. Copy of Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1990 (Andhra Pradesh) Ordinance No. 5 of 1990.

## సభా కార్యక్రమము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇప్పుడు రెండు చిన్న బిల్స్ ఉన్నాయి. తరువాత రివర్ వాటర్స్ మీద డిస్కషన్ మొదలు పెడితే.....

(ప్రతిపక్ష పార్టీల గౌ. సభ్యులు చాలా మంది లేచి సభను వాయిదా వేయమని కోరారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:–ఒక్కొక్క దానికి 10 నిముషాల కన్నా ఎక్కువ పట్టదు. అనుకున్న బిజినెస్ ప్రకారం రెండు బిల్స్ తీసుకొని, తరువాత రివర్ వాటర్స్ మీద డిస్కషన్.

శ్రీ కె. బాపిరాజు:క్వశ్చన్ అవర్‌తో ఎండవడం జరిగింది. కొత్తగా వచ్చాము కాబట్టి ఈ రోజుకి ఇలా పోనిద్దాము. రేపటి నుంచి సిన్సియర్‌గా చేద్దాము. ఉన్న వారందరూ ప్రజా సేవ గురించే వచ్చారు.

**శ్రీ కె. రోశయ్య:**రివర వాటర్స్ మీద ఇంపార్టెంట్ డిస్కషన్ ఉంది కాబట్టి రేపు స్ట్రెయిట్‌గా షెడ్యూల్డ్ బిజినెస్ అయిపోయాక తీసుకోడానికి వీలుగా ఇప్పుడు రెండు బిల్స్ 10 నిముషాలలో పూర్తి చేస్తే రేపు ఫ్రీగా ఉంటుంది. లేకపోతే రేపు మరల బిల్స్ టేకప్ చేసి బిల్స్ తరువాత డిస్కషన్ అంటే లేటవుతుంది. కాబట్టి ఇప్పుడు 10 నిముషాలలో బిల్స్ కంప్లీట్ చేస్తే గౌరవంగా ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

*మిస్టర్ డిప్యూటీ స్పీకర్:*—అందరి అంగీకారం లేకుండా సభ సాఫీగా నడవదు కాబట్టి బిజినెస్ షెడ్యూల్ ప్రకారం ఈ బిల్స్ అందరూ అడ్మిట్ చేసే బిల్స్. తరువాత ముఖ్యమంత్రిగారు రివర్ వాటర్స్ మీద స్టేట్‌మెంట్ ఇస్తే రేపు సభ్యులకు డిస్కషన్‌కు వీలుగా ఉంటుంది.

**Sri K. Bapi Raju:-** Let us not insist and pressurise the Members. It is already lunch time. As I rightly said, I am very careful about their health also..

రేపటి నుంచి జాగ్రత్తగా చేసుకుంటే సరిపోతుంది కాబట్టి సభను వాయిదా వేయండి.

**శ్రీ జె.సి. దివాకరరెడ్డి :-**(తాడిపత్రి) బిల్స్ పాస్ చేయడానికి సభ్యులు సిద్ధముగా ఉన్నారు కాబట్టి నేను కన్సిడరేషన్‌కు మూవ్ చేస్తాను. పాసయి పోతుంది.

**శ్రీ కె. విద్యాధరరావు:**—ఆల్‌రెడి మీ మంత్రిగారె వాయిదా కోరారు.

**Mr. Deputy Speaker :-** Now the House is adjourned till 8-30 a.m. tomorrow.

***2.20* మ.** (The House then adjourned at 2.19 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 21st September, 1990).